# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక


అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 196 | శనివారం 12-07-2025 | పేజీలు : 12 | వెల-3





# జనమే బలం

**రాష్ట్రంలో జనాభా వృద్ధికి మంచి పాలసీ తెస్తాం**
**దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడే స్ఫూర్తి**
**జనాభా ఇకముందు దేశానికి భారం కాదు.. ఆస్తి**
**ఆనాడు కుటుంబ నియంత్రణను ప్రోత్సహించా..**
**జనాభాను వృద్ధిచేయలని నేడు నేనే చెబుతున్నా**
**అధిక జనాభా ఉన్న దేశాలవైపు ప్రపంచం చూపు**
**ఆఫీసుల్లో చైల్డ్‌కేర్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం**
**ఉమ్మడి కుటుంబ వ్యవస్థకు ఊతమిస్తాం**
**జనాభా దినోత్సవ సదస్సులో చంద్రబాబు వెల్లడి**

జనమే బలమని, జనాభా పెరుగుదలకు త్వరలో మంచి పాలసీ తీసుకొస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందరరేగా శుక్రవారం వెలగపూడి సచివాలయంలో నిర్వహించిన మొదటి అమరావతి సమ్మిట్‌కు ఆయన హాజరయ్యారు. 'జనాభా నిర్వహణ విధానం- ప్రతి కుటుంబం ముఖ్యం - మీ అభిప్రాయం వర్గదర్శనం' అనే భావనతో రపొందింన సర్వేను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి వట్లాడారు. దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని చెప్పిన గురజాడ అప్పారావు స్ఫూర్తితో ముందుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. 'ఒకప్పుడు నేను కుటుంబ నియంత్రణను ప్రోత్సహించాను. ఇప్పుడు జనాభా వృద్ధి కావాలని కోరుతున్నాను. దేశానికి బలమైన ఆర్థిక వనరు జనాభాయే. జనాభా నియంత్రణపై కాదు.. నిర్వహణపై దృష్టి సారించాలి. జనాభాను భారంగా కాకుండా ఆస్తిగా భావించే కాలం వచ్చింది." అని చంద్రబాబు తెలిపారు. వికసిత భారత్ -2047, స్వరా?ంధ్ర లక్ష్య సాధనకు జనాభా పెరుగుదల ఎంతో



# మట్టి మాఫియా

వైసీపీ ప్రభుత్వ హయాంలో కొత్తూరు తాడేపల్లిలో పోలవరం మట్టిని అక్రమార్కులు ఏ విధంగా తవ్వుకున్నారో అందరికీ తెలిసిందే. ఈ అక్రమాలపై విజిలె న్స్ అధికారులు విచారణ కూడా జరిపారు. పోలవరం మట్టి తవ్వకాల వ్యవహారాలపై కోర్టుల్లో కేసులు కూడా నడుస్తున్నాయి. అయినా అక్రమార్కులు భయపడట్లేదు. కూటమి ప్రభుత్వం వచ్చినా భయం లేదన్నట్టుగా చెలరేగిపోతున్నారు. గురువారం అర్ధరాత్రి తాడేపల్లిలో ఓ తోట వెంబడి

**ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు**
**రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న అధికారుల బృందం**
**పారిపోయిన అక్రమార్కులు.. ఎక్స్‌కవేటర్ స్వాధీనం**
**తోటలో మట్టి లెక్క తేల్చేందుకు వెళ్లిన జేఈఈ**
**అధికారులు లోపల ఉండగానే గేటుకు తాళం**
**పోలీసులకు ఫిర్యాదు చేసిన అధికారులు**

# హైకోర్టులో సిద్ధరామయ్యకు ఊరట

**కాంగ్రెస్ నేతలపై బీజేపీ పరువునష్టం దావా**
**'అవినీతి రేటు కార్డు' ప్రకటనపై బీజేపీ దావా**
**కేసును తాత్కాలికంగా నిలిపివేసిన హైకోర్టు**


కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఆయనపై బీజేపీ దాఖలు చేసిన పరువునష్టం కేసును హైకోర్టు తాత్కాలికంగా నిలిపివేసింది. 2023 ఎన్నికల సమయంలో... 'అవినీతి రేటు కార్డు' ప్రకటనపై బీజేపీ పరువునష్టం కేసు దాఖలు చేసింది. ఇందులో సిద్ధరామయ్య, రాహుల్ గాంధీ, డీకే శివకుమార్





# తెలంగాణలో ఈ నెల 14న కొత్త రేషన్ కార్డుల పంపిణీ!

**తుంగతుర్తిలో ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
**రాష్ట్రవ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డుల పంపిణీ**
**94,72,422కు చేరనున్న రేషన్ కార్డుల సంఖ్య**



# ఎకరాకు.. రూ.24.50లక్షలు?

**ఇది 'గంధమల్ల' ముంపు పరిహారం!**
**జిల్లా యంత్రాంగం జరిపిన చర్చలో రైతుల అంగీకరించినట్లు సమాచారం**
**'గంధమల్ల' రిజర్వాయర్‌కు దాదాపు 1100 ఎకరాలు**
**గంధమల్ల, వీరారెడ్డిపల్లిలో భూసేకరణకు కసరత్తు**

గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణానికి భూసేకరణ కసర త్తు తుది దశకు చేరింది. సము ద్ర మట్టానికి అత్యంత ఎత్తయి న ప్రాంతంగా, నదీజలాల సదుపాయం లేని కరువు నేల గా యాదాద్రి భువనగిరి జిల్లా కు పేరుంది. జిల్లాలో జలసిరు లు ప్రవహించేందుకు గత ప్రభుత్వం గోదావరి జలాల మళ్లింపునకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా గం ధమల్ల రిజర్వాయర్ నిర్మాణం చేపట్టగా, ఇందుకోసం భూసేకరణ ప్రధాన సమస్యగా మా రింది. రైతుల డిమాండ్‌కు ప్రభుత్వం మధ్య పరిహారం విషయంలో కొంతకాలంగా సందిగ్ధం నెలకొనగా, ఎకరా కు రూ. 24. 50లక్షలు తీసుకునేందుకు రైతులు అంగీకరించినట్లు సమాచారం.గోదావరి జలాల మళ్లింపునకు

# వ్యాపారాలకేమో హిందీ కావాలి... మరి హిందీ నేర్చుకోవడానికి ఇబ్బంది ఏంటి?: పవన్ కల్యాణ్

**హైదరాబాదులో రాజ్య భాషా విభాగ స్వర్ణోత్సవ వేడుకలు**
**హాజరైన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**
**హిందీ దేశ భాషా అని వెల్లడి**
**హిందీ నేర్చుకుంటే మరింత బలపడతామని స్పష్టీకరణ**



# టీవీ రామారావుపై జనసేన పార్టీ సస్పెన్షన్ వేటు!

**సొసైటీ నియామకాల్లో అన్యాయం జరిగిందంటూ టీవీ రామారావు ఆధ్వర్యంలో ఆందోళన**
**అనుమతి లేకుండా ఆందోళన నిర్వహించడంపై అధిషా'నం సీరియస్**
**కూటమి స్ఫూర్తికి విఘాతం కల్గించేలా రామారావు చర్యలు ఉన్నాయన్న పార్టీ అధిష్టానం**
**పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి బాధ్యతల నుంచి తప్పిస్తూ ఉత్తర్వులు జారీ**



# జనమే బలం

కీలకమన్నారు. రాబోయే 20 ఏళ్లలో వచ్చే పెనుమార్పులకు అంతా సిద్ధంగా ఉండాన్నారు. అభివ ృద్ధి ఉన్న చోటుకు ప్రజలు ఎలా వలస వస్తారనడానికి హైదరాబాద్ ఒక ఉదాహరణగా పేర్కొన్నారు. ఇంకా ఏమన్నారంటే...

**చైనానూ వెనక్కునెట్టాం** "జనాభా ఎప్పటికీ భారం కాదు. అదే మనకు తిరుగులేని ఆస్తి. 140 కోట్ల జనాభాతో మన దేశం చైనాను వెనక్కు నెట్టింది. అయితే, ప్రపంచవ్యాప్తంగా జనాభాతోపాటు జననాల రేటు కడా తగ్గిపోతోంది. యువశక్తి తగ్గిపోయి వ ృద్ధులు పెరుగుతున్నారు. ఏ దేశంలో వయోజన సమస్య వస్తుందో అక్కడ వ ృద్ధిరేటు నిలిపోతుంది. దీనిని ద ృష్టిలో ఉంచుకుని, పిల్లలను కనేవారికి కొన్ని దేశాలు ప్రోత్సాహకాలు అందిస్తున్నాయి. జపాన్‌లో పిల్లలు స్కూల్‌కు వెళ్లేవరకు చైల్డ్ కేర్ సేవలను అందించడంతోపాటు చదువుకు ఆర్థిక సాయం లేదా ఉచిత విద్య అందిస్తున్నారు. ఎక్కువ మంది పిల్లలుంటే ఇల్లు కట్టుకునేందుకు ఆర్థికసాయంతోపాటు తక్కువకు ఇల్లు అద్దెకు ఇస్తున్నారు. దక్షిణ కొరియలో నెలవారీగా ప్రత్యక్ష నగదు బహుమతులు అందించడంతోపాటు వివాహం, కాన్పులకు సాయం చేస్తున్నారు. సింగపూర్‌లో బేబీ బోనస్ స్కీమ్ కింద పుట్టిన ప్రతి శిశువుకు కొంత నగదు అందిస్తున్నారు. వ ృచ్ సేవింగ్స్ కింద ప్రభుత్వ సొమ్మును జోడించి పిల్లల ఖాతాల్లో వేస్తున్నారు. రష్యాలో రెండో బిడ్డను కంటే ఫ్రీ హెల్త్‌కేర్ కింద గర్భిణీలకు ఉచిత వైద్యం అందిస్తున్నారు. హంగరీలో నలుగురి కంటే ఎక్కువ పిల్లలు ఉన్న వారికి జీవితాంతం ఆదాయ పన్ను నుంచి మినహాయింపు ఇస్తున్నారు. చైనాలో ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలుంటే ర.12 లక్షలు సాయం చేస్తున్నారు. మన వద్ద ఖర్చులు పెరుగుతున్నాయని పిల్లల్ని కనడానికి ఎక్కువమంది ఇష్టపడటం లేదు. ఈ పరిస్థితి వరాలి. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. కుటుంబ వ్యవస్థ మనకు వారసత్వంగా వచ్చింది. గత కొన్నేళ్ల వరకు ఇంట్లో ప్రతి ఒక్కరికీ 5 కేజీలు చొప్పున బియ్యం ఇచ్చేవాళ్లం. ఐదుగురు ఉంటే 25 కేజీలు ఇచ్చేవాళ్లం. అంతకంటే ఎక్కువ మంది ఉంటే బియ్యం ఇచ్చేవాళ్లం కాదు. కానీ ఇప్పుడు పరిస్థితి వరింది. ఒక కుటుంబంలో పది మంది ఉన్నా 50 కేజీల కంటే ఎక్కువ ఇచ్చే దానిపై ఆలోచిస్తున్నాం. నేను మహిళా పక్షపాతిని. ఇంటికే పరిమితమైన మహిళల కోసం నేను డ్వాక్రా, మెప్మా సంఘలు పెట్టి ఆర్థిక చేయత అందించాను. నా తల్లి కట్టెల పొయ్యిపై వంట చేసేటప్పుడు పడిన కష్టం చసి ఏ ఆడబిడ్డకు అలాంటి కష్టం రాకడదని దేశంలోనే మొదటిసారిగా దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం.

**కుప్పంలో తొలి జనాభా నిర్వహణ సంస్థ..** కుప్పంలో మైనా మహిళా ఫౌండేషన్ అనే సంస్థ జనాభా నిర్వహణ కోసం పనిచేస్తోందని సీఎం తెలిపారు. ఇలాంటి సంస్థ రాష్ట్రంలోనే మొదటిదని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్ మహేంద్రదేవ్, ఉన్నతాధికారులు పీయశ్ కువర్, ఎంటీ క ృష?బాబు, సర్యకువరి, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కువర్, రావంజనేయులు, మైనా మహిళా ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుహానీ జలోటా, పబ్లిక్ హెల్త్ స్పెషలిస్ట్ ఎమ్.ప్రకాశమ్మ, సంజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**సర్వేలో ఇద్దరు పిల్లలకే అత్యధికుల ఓటు** శుక్రవారం సచివాలయం వద్ద నిర్వహింన సమావేశంలో 'జనాభా నిర్వహణ విధానం... ప్రతి కుటుంబం ముఖ్యం... మీ అభిప్రాయం వర్గదర్శనం' అనే కాన్సెప్టతో సర్వేను ప్రారంభించారు. హాజరైన వారికి అక్కడి టేబుళ్లపై ఉంచిన క్యఆర్ కోడ్‌ను తమ సెల్‌ఫోన్‌లో స్కాన్ చేయాలని సూంచారు. స్కాన్ చేయగానే.. తెలుగు, ఇంగ్లీషు భాషల్లో కనిపింన 9 ప్రశ్నలకు సమాధానాలు పూర్తి చేయాలన్నారు. అలా సభికుల నుం సేకరించిన అభిప్రాయాలను సీఎం సభాముఖంగా వెల్లడించారు. ఈ సర్వే సందఠరేగా ఇద్దరు పిల్లలుండాలని 67.41 ౖ మంది, ఒక్కరే ఉండాలని 12.34ౖ, ముగ్గురు ఉండాలని 19.88 శాతం మంది అభిప్రాయపడ్డారని సీఎం వివరించారు.

**జనాభాపై ఏపీ ఆలోచనలు భేష్**

**మహేంద్ర దేవ్** జనాభా నిర్వహణ పాలసీ విషయంలో ఏపీ ఆలోచనలు వినూత్నంగా ఉన్నాయని ప్రధాని ఆర్థిక సలహా మండలి చైర్మన్ మహేంద్రదేవ్ సంత ృప్తి చేశారు. ఏపీ పాలసీని పరిశీలించి దేశవ్యాప్తంగా అమలుకు ప్రయత్నిస్తామన్నారు. 'ఏ దేశానికైనా జనాభా పెద్ద పెట్టుబడి. ఈ విషయన్ని ద ృష్టిలో ఉంచుకుని స్మార్ట్ పాపులేషన్ స్ట్రాటజీలను అమలు చేయలి. ఈ విషయంలో చంద్రబాబు చాలా ముందుచూపుతో వ్యవహరిస్తున్నారు. జనాభా పాలసీలో ఏపీని వెడల్‌గా నిలిపారు. దేశానికి వర్గదర్శకంగా నిలిచారు.' అని మహేంద్రదేవ్ ప్రశంసించారు.

# మట్టి మాఫియా

ఉన్న పోలవరం కట్ట మట్టిని యథేఛగా ఎక్స్‌కవేటర్లతో తవ్వేశారు. ఆ మట్టిని తరలిస్తుండగా గ్రామస్తులు వీడియో తీసి అప్పటికప్పుడు పోలవరం ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును అందుకున్న పోలవరం ఇరిగేషన్ డీఈ అప్పిరెడ్డి, జేఈఈలు కిషోర్, కౌశిక్ బ ృందం కొత్తూరు తాడేపల్లికి చేరుకుంది. అధికారుల బ ృందం వస్తుండటాన్ని గమనించిన అక్రమార్కులు అక్కడి నుంచి పారిపోయారు. అర్ధరాత్రి మట్టిని తవ్వటాన్ని అధికారుల బ ృందం గుర్తించింది. కాల్వకట్టపై ఏపీ 40ఏఈ 8316 నెంబర్ కలిగిన ఎక్స్‌కవేటర్‌తో మట్టి తవ్వుతుండటాన్ని అధికారులు గమనించి నిలుపుదల చేయించారు. తవ్విన మట్టి తోటలో ఎంతవేశారో చూద్దామని డీఈ అప్పిరెడ్డి.. జేఈఈ కిషోర్‌ను పురమాయించారు. ఆయన తోటలోకి వెళ్లి పరిశీలిస్తున్న సమయంలో ఆ తోట కాపలాదారుడు గేట్లకు తాళం వేసి పారిపోయాడు. తనను తోటలో ఉంచి తాళం వేసిన విషయాన్ని జేఈఈ కిషోర్.. డీఈ అప్పిరెడ్డికి చెప్పారు. గ్రామస్థులు అక్కడికి చేరుకుని తోట గేటు తాళం పగలగొట్టి కిషోర్‌ను బయటకు తీసుకొచ్చారు.

**పక్కాగా లెక్కలు** పోలవరం మట్టిని అక్రమంగా తవ్వుతున్న విషయాన్ని ఇరిగేషన్ అధికారుల బ ృందం గుర్తించటంతో పాటు ఎంతమేర మట్టి తవ్వారు? ఎంత నష్టం వాటిల్లింది? అనే లెక్కలు వేశారు. స్వాధీనం చేసుకున్న ఎక్స్‌కవేటర్‌ను టూటౌన్ పోలీసులకు అప్పగించారు. శుక్రవారం టూటౌన్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కొద్దిరోజులుగా దాదాపు 5 వేల క్యూబిక్ మీటర్ల పోలవరం మట్టిని తవ్వుకుపోయారని తెలుస్తోంది. దీని విలువ రూ.8.50 లక్షలు ఉంటుందని నిర్ధారించినట్టు కిషోర్ పోలీసులకు తెలిపారు.

# తెలంగాణలో ఈ నెల 14న కొత్త రేషన్ కార్డుల పంపిణీ!

తెలంగాణ రాష్ట్రంలో నూతన రేషన్ కార్డులు జారీ ప్రక్రియ ప్రారంభం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 14న తుంగతుర్తిలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో గత కొన్నేళ్లుగా కొత్త రేషన్ కార్డుల జారీ నిలిచిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డుల జారీ కోసం దరఖాస్తులను స్వీకరించింది. ఇదివరకే కొంతమందికి రేషన్ కార్డులను ప్రభుత్వం అందజేసింది. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధమైంది. దీని ద్వారా దాదాపు 11.30 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది. గత ఆరు నెలల కాలంలో ప్రభుత్వం 41 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసింది. తాజాగా పంపిణీ చేయనున్న వాటితో కలిపి రాష్ట్రంలో రేషన్ కార్డుల సంఖ్య 94,72,422కు చేరుకుంటుంది. వీటి ద్వారా మొత్తం 3.14 కోట్ల మందికి ప్రయోజనం కలగనుంది.

# ఎకరాకు రూ.24.50 లక్షలు?

చేపట్టిన కాళేశ్వ రం ప్రాజెక్టు 14, 15, 16 ప్యాకేజీల కింద పనులు ప్రారంభించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 2.50 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించే 14, 15వ ప్యాకేజీలో తుర్కపల్లి మండలం గంధమల్ల వద్ద రిజర్వాయర్ నిర్మించేందుకు గత ప్రభుత్వం ప్రణాళి క రూపొందించింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేసి, వీలైనంత త్వర గా అవార్డ్‌ను పాస్ చేయనున్నారు. రైతులకు చెల్లించాల్సిన నష్టపరిహారాన్ని రెండు రోజుల్లోగా ఖరారు చేయనున్నారు. ఈ మేరకు జిల్లా యంత్రాంగం స్థానిక ప్రజాప్రతినిధులతోపాటు ఉన్నతాధికారుల తో చర్చించింది. అయితే ఉన్నతాధికారులు నష్టపరిహారంపై మంత్రులతో చర్చించి ఓ నిర?యానికి వచ్చినట్లు తెలిసింది. రైతులకు వారు కోరిన విధం గా కాకుండా మధ్యస్థంగా పరిహారం ఫైనల్ చేయాలని జిల్లా యంత్రాంగానికి సూచించింది. దీంతో భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అయితే సాగునీటి ప్రాజెక్టులతోపాటు రీజినల్ రింగ్‌రోడ్డుతో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. ఈ నేపథ్యంలో విలువైన భూములను తక్కువ ధరకే ప్రభుత్వానికి అప్పగించేందుకు రైతులు ససేమిరా అంటున్నారు. రెవెన్యూ యంత్రాంగం రిజర్వాయర్‌తో ముంపునకు గురవుతో న్న రైతులు, బాధితులతో చర్చలు నిర్వహించింది. తుర్కపల్లి మండలం గంధమల్లలో రిజిస్ట్రేషన్ విలువ ప్రకారం ధర రూ.3.60లక్షల వరకు ఉంటుంది. మొదట ప్రభుత్వం మూడింతలు.. రూ.16లక్షల నుంచి రూ.18లక్షల వరకు చెల్లిస్తామ ని జిల్లా యంత్రాంగం రైతులకు వివరించింది. రైతులకు భూసేకరణ, పునరావాసం, పునరావాసం లో న్యాయమైన పరిహారం, పారదర్శకత హక్కు చట్టం 2013 ప్రకారం పరిహారం చెల్లిస్తామని తెలిపారు. ముంపునకు గురయ్యే ప్రాంతాల్లోని రైతులు అడుగుతున్న పరిహారానికి, ప్రభుత్వం చెల్లిస్తామ న్న పరిహారానికి భారీ వ్యత్యాసం కన్పించడంతో రైతులు అంగీకరించలేదు. మార్కెట్ ధర ప్రకారం ఈప్రాంతంలోని రైతులు రూ.40లక్షలకు తక్కువగా తీసుకునే ప్రసక్తే లేదని రైతులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. అయితే ప్రభుత్వం మాత్రం రైతులు కోరిన విధంగా పరిహారం ఇచ్చే పరిస్థితి లేదని, ఎకరాకు రూ.24లక్షల నుంచి రూ.25లక్షల వరకు అవార్డు పాస్ చేసే అవకాశం ఉంది. ఈమేరకు రైతులు కూడా అంగీకరించినట్లు సమాచారం.

**రిజర్వాయర్ నిర్మాణంతో 1100 ఎకరాల్లో ముంపు** తుర్కపల్లి మండలంలో గంధమల్ల రిజర్వాయర్ పనులకు ఈ నెల 6న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. రూ.575.57కోట్లతో నిర్మిస్తున్న పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తయింది. బీకేఎం-నవయుగ-ప్రసాద్ అనే సంస్థ కాంట్రాక్టు దక్కించుకుంది. రిజర్వాయర్ నిర్మాణంతో ముంపునకు గురయ్యే వీరారెడ్డిపల్లి, గంధమల్ల రెవెన్యూ గ్రామాల్లో దాదాపు 1100 ఎకరాల వరకు భూమిని సేకరించాల్సి ఉంటుంది. ఇందులో కట్ట నిర్మించేందుకు దాదాపు 112ఎకరాలు, ముంపు ప్రాంతాలైన గంధమల్లలో 650ఎకరాలు, వీరారెడ్డిపల్లిలో 340 ఎకరాలు సేకరించనున్నారు. రెండు కిలో మీటర్ల పొడవును కట్ట నిర్మించనున్నారు. ఈ భూమిని గంధమల్ల గ్రామంలో సేకరించాలి. ఈ రిజర్వాయర్ నిర్మాణం పూర్తయిన పక్షంలో ఆలేరు నియోజకవర్గంలో దాదాపు 60వేల ఎకరాలకు సాగునీరు అందనుంది. వీటిలో తుర్కపల్లిలో 945 ఎకరాలు, ఆలేరు మండలంలో 10,506 ఎకరాలు, రాజపేట మండలంలో 33,014 ఎకరాలు, యాదగిరిగుట్ట మండలంలో 14,522 ఎకరాలకు సాగునీరు అందనుంది.

**1.41 టీఎంసీలకు పరిమితం** ప్రభుత్వంలో గతంలో ప్రతిపాదించిన అంచనాలను రద్దు చేసి, తాజాగా ఈ రిజర్వాయర్‌ను 1.40 టీఎంసీలకు పరమితం చేసింది. ఎత్తిపోతల లింక్ ప్రాజెక్టులో చివరి(టైల్‌ఎండ్)లో గంధమల్ల, బస్వాపూర్ రిజర్వాయర్లు ప్రతిపాదించారు. ప్రభుత్వం పూర్తిస్థాయి సర్వేకు ఆదేశించడంతో రిజర్వాయర్ నిర్మాణంతో కోల్పోతున్న భూముల్లో ప్రాజెక్టుకు సంబంధించిన హద్దురాళ్లను కూడా ఏర్పాటు చేశారు. ఈ రిజర్వాయర్‌ను మొదటగా 9.8 టీఎంసీలుగా నిర్మించాలని ప్రతిపాదనలు సిద్ధం చేసింది. మల్లన్నసాగర్ రిజర్వాయర్ నుంచి కాల్వల ద్వారా 2,450 క్యూసెక్కుల నీరు గంధమల్ల జలాశయానికి చేరేలా ప్రణాళికను రూపొందించారు. డిస్ట్రిబ్యూటరీ కాల్వల ద్వారా 6,467ఎకరాలు, ప్రధాన ఎడమకాల్వ(ఎల్‌ఎంసీ)ద్వారా 37,814 ఎకరాలు, కుడికాల్వ (ఆర్‌ఎంసీ) ద్వారా 19,901 ఎకరాలు సాగునీరు అందించేందుకు అంచనాలు రూపొందించారు. ప్రధాన కాల్వ, డిస్ట్రిబ్యూటరీలకు 4,162ఎకరాల భూమి అవసరం కాగా, రిజర్వాయర్ వల్ల 4,027 ఎకరాల భూమితో పాటు 1,568 ఇళ్లు ముంపునకు గురవుతున్నాయి. ఈ రిజర్వాయర్ నిర్మాణంతో గంధమల్ల, బచ్చలగూడెం, ఇందిరానగర్ గ్రామాలు పూర్తిగా ముంపునకు గురవుతుండగా వీరారెడ్డిపల్లిలో దాదాపు 1800 ఎకరాలు వరకు భూములు కోల్పోయే అవకాశం ఉందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిర్వాసితుల నిరసన వ్యక్తం చేయడంతో మరోసారి 4.28టీఎంసీలకు తగ్గించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సాగునీటి ప్రాజెక్టులపై నిర్వహించిన సమీక్షలో గ్రామాలు ముంపునకు గురికాకుండా, భూసేకరణ కూడా తక్కువ అయ్యేట్టు... గంధమల్ల రిజర్వాయర్‌ను 1.41టీఎంసీలకు తగ్గించింది.

**సర్వే పనులు ప్రారంభం** తుర్కపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణ పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. శుక్రవారం రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సర్వే పనులు ప్రారంభించారు. గంధమల్ల గ్రామానికి ఎలాంటి నష్టం జరగకుండా భూ సేకరణ చేస్తున్నారు. ప్రస్తుతమున్న చెరువు కట్ట ఆధారంగానే 2.95 కిలోమీటర్ల దూరం కట్ట నిర్మాణ పనులు చేపట్టేందుకు అధికారులు భూ సర్వే నిర్వహిస్తున్నారు. ఏ రైతు భూమి, ఏ సర్వే నెంబర్‌లో ఎంత పోతుంది. అనే దానిపై వివరాలు సేకరిస్తున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ గుగులోత్ దేశ్యానాయక్, ఇరిగేషన్ డీఈ శైలేందర్, సర్వేయర్లు పాల్గొన్నారు.

**న్యాయమైన పరిహారం చెల్లించాలి : జక్కుల వెంకటేశ్, భూ నిర్వాసితుడు, గంధమల్ల** ప్రభుత్వం చేపట్టిన గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణంతో రైతులు భూములు, వ్యవసాయ బోరు, బావులు, పశువుల షెడ్లతోపాటు సర్వం కోల్పోతున్నాం. ప్రభుత్వం తమకు ఇస్తామన్నా న్యాయపరమైన పరిహారంతోపాటు అదనంగా బోరు, బావులు, పశువుల షెడ్లు, ఫలవ ృక్షాలకు కూడా పరిహారం ఇవ్వాలి. రిజర్వాయర్‌లో భూములు కొల్పోతున్న రైతులకు న్యాయపరమైన పరిహారం ఇవ్వాలి.

# వ్యాపారాలకేమో హిందీ కావాలి... మరి హిందీ నేర్చుకోవడానికి ఇబ్బంది ఏంటి?: పవన్ కల్యాణ్

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హిందీ భాష యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. ఐటీ రంగంలో విజయం సాధించడానికి ఆంగ్లం ఎంత ముఖ్యమో, దేశంలో ఎక్కువ మంది మాట్లాడే హిందీని నేర్చుకోవడం వల్ల కూడా అంతే ప్రయోజనం ఉంటుందని ఆయన అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలి బాలయోగి స్టేడియంలో ఏర్పాటు చేసిన రాజ్య భాషా విభాగ స్వరో?త్సవ వేడుకల్లో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, దక్షిణ భారతీయ సినిమాలలో 31 శాతం హిందీ డబ్బింగ్ ద్వారానే ఆదాయం వస్తుందని గుర్తు చేశారు. వ్యాపారానికి హిందీ అవసరమైనప్పుడు, నేర్చుకోవడానికి వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. తన సినిమాలో "ఏ మేరా జహా" అనే హిందీ పాట పెట్టడానికి గల కారణాన్ని వివరిస్తూ, మాత ృభాష తెలుగు అయినప్పటికీ, హిందీ దేశ భాష అని చెప్పడానికే అలా చేశానని తెలిపారు. హిందీ నేర్చుకోవడం అంటే మన ఉనికిని కోల్పోవడం కాదని, మరింత బలపడటమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. మరో భాషను అంగీకరించడం ఓటమి కాదని, కలిసి ప్రయాణించడమని ఆయన ఉదౌటించారు. విద్య, వైద్యం, వ్యాపారం, ఉపాధి వంటి రంగాలలో భాషా అవధులు చెరిగిపోతున్న ఈ సమయంలో హిందీని వ్యతిరేకించడం రాబోయే తరాల అభివ ృద్ధిని అడ్డుకోవడమేనని ఆయన అభిప్రాయపడ్డారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం వంటి మాత ృభాషల పట్ల గౌరవం ఉండాలని చెబుతూనే, హిందీని పెద్దమ్మ భాషగా అభివరి?ంచారు. ఇంట్లో మాట్లాడుకోవడానికి మాత ృభాష ఉండగా, దేశ సరిహద్దులు దాటితే హిందీ రాజ్య భాషగా ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రపంచం విడిపోవడానికి కారణాలు వెతుకుతుంటే, భారతదేశం మాత్రం ఒకే భాషతో ఏకం కావాలని చూస్తోందని, అది హిందీతో సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఒక బెంగాలీ గీతం జాతీయ గీతమైందని, ఒక పంజాబీ దేశం కోసం పోరాడారని, రాజస్థాన్‌కు చెందిన రాణప్రతాప్ శౌర్యానికి చిహ్నంగా నిలిచారని, తమిళనాడుకు చెందిన అబ్దుల్ కలాం మిస్సైల్ మ్యాన్ అయ్యారని, మద్రాస్ ప్రెసిడెన్సీకి చెందిన వ్యక్తి రూపొందించిన మువ్వన్నెల జెండా దేశానికి తిరంగా అయిందని ఆయన గుర్తు చేశారు. ప్రతి భాషా జీవ భాష, మాత ృ భాష అయినప్పటికీ, రాజ్య భాష మాత్రం హిందీయేనని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# గవర్నర్‌తో సీఎం భేటీ



రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. శుక్రవారం సాయంత్రం విజయవాడలోని రాజ్‌భవన్‌కు వచ్చిన సీఎం సువరు గంటసేపు గవర్నర్‌తో చర్చించారు. ఏడాదిలో అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం చేస్తున్న క ృషిని వివరించారు. శాంతిభద్రతల పరిరక్షణ, గంజాయి నిర్మలన కోసం చేపట్టిన చర్యలను గవర్నర్ ద ృష్టికి తీసుకొచ్చారు. అనంతరం రాజ్‌భవన్ నుంచి గన్నవరం వివనాశ్రయానికి చేరుకుని హైదరాబాద్ బయల్దేరి వెళ్లారు.

# చిత్తరు ఎస్పీ రౌడీలా వ్యవహరించాడు: అంబటి



మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆయన సోదరుడు అంబటి మురళి, వైసీపీ నేత లేళ్ల అప్పిరెడ్డిలు శుక్రవారం పోలీసుల విచారణకు హాజరయ్యారు. వజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పర్యటన సందఠరేగా జూన్ 18వ తేదీన పల్నాడు జిల్లా సత్తెనపల్లి పోలీసు స్టేషన్‌లో నవెదైన కేసుకు సంబందిం పట్టణ సీఐ నాగమల్లేశ్వరరావు వారిని విచారించారు. విచారణలో భాగంగా ఎప్పుడు పిలిస్తే అప్పుడు స్టేషన్‌కు రావాలన్నారు. జగన్ పర్యటన సందఠరేగా బారికేడ్లను తొలగిం పోలీసు విధులకు ఆటంకం కలిగించారని కడా అంబటి సోదరులపై కేసు నవెదైంది. దానిపై కడా పోలీసులు వారిని విచారించారు. ఈ సందఠరేగా అంబటి రాంబాబు వట్లాడుతూ, వైఎస్ జగన్ పర్యటనలో తాము పాల్గొనటం వల్లే పోలీసులు కేసులు పెట్టారన్నారు. జగన్ పర్యటన సందఠరేగా 1300 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసి 113 మంది వైసీపీ శ్రేణులపై కేసులు నమోదు చేశారన్నారు. జగన్ బంగారుపాళ్యం పర్యటనకు వెళితే చిత్తరు జిల్లా ఎస్పీ మణికంఠ ఓ రౌడీలా వ్యవహరించాడన్నారు. జిల్లా ఎస్పీలు పోలీసుల్లాగా వ్యవహరించటం లేదని, ఇలానే కొనసాగితే పోలీసులపై ప్రైవేట్ కేసులు నవెదు చేస్తామని రాంబాబు హెచ్చరించారు.

# హైకోర్టులో సిద్ధరామయ్యకు ఊరట

పేర్లను చేర్చింది. బీజేపీ లంచం తీసుకున్నట్టు 2023 ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఒక ప్రకటన విడుదల చేసింది. కరా?టకలోని బీజేపీ ప్రభుత్వంలో పదవులు, కాంట్రాక్టులకు లంచాల రేట్లను నిర?యించిందని ఆరోపించింది. ఈ ప్రకటన ద్వారా తమ పార్టీ ప్రతిష'ను దెబ్బతీశారంటూ బీజేపీ పరువునష్టం దావా వేసింది. ఈ కేసును ధర్మాసనం తాత్కాలికంగా నిలిపివేయడంతో కాంగ్రెస్ నేతలకు భారీ ఊరట లభించింది.

# టీవీ రామారావుపై జనసేన పార్టీ సస్పెన్షన్ వేటు!

కొవ్వూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త టి.వి. రామారావుపై పార్టీ అధిష్టానం క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాధ్యతల నుంచి ఆయనను తప్పించింది. ఈ మేరకు పార్టీ కాన్ఫ్లిక్ట్ మేనేజ్‌మెంట్ హెడ్ వేములపాటి అజయ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. కొవ్వూరు నియోజకవర్గంలోని సహకార సొసైటీల నియామకాల్లో అన్యాయం జరిగిందని టి.వి. రామారావు ఆధ్వర్యంలో జనసేన పార్టీ నేతలు ఆందోళన చేశారు. కొవ్వూరు టోల్ గేట్ వద్ద రాస్తారోకో కూడా నిర్వహించారు. కొవ్వూరు నియోజకవర్గంలో 14 సొసైటీలు ఉన్నాయి. వీటిలో మూడు పదవులు తమకు కేటాయించాలని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి టి.వి. రామారావు డిమాండ్ చేస్తూ పార్టీ శ్రేణులతో ఆందోళన నిర్వహించారు. అయితే పార్టీ అధిష్టానాన్ని సంప్రదించకుండా టి.వి. రామారావు ఆందోళన చేయడాన్ని పార్టీ అధిష్టానం తీవ్రంగా పరిగణించింది. పార్టీ విధి విధానాలకు భిన్నంగా టి.వి. రామారావు వ్యాఖ్యలు చేయడం, కార్యక్రమాలను నిర్వహించడం పార్టీ ద ృష్టికి వచ్చిందని వేములపాటి అజయ్ కుమార్ పేర్కొన్నారు. కూటమి స్ఫూర్తికి విఘాతం కలిగేలా చర్యలు ఉన్నందున పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాధ్యతల నుంచి తక్షణమే తప్పించడం జరిగిందన్నారు. తుది నిర?యం తీసుకునే వరకు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని రామారావును ఆదేశించారు.టి.వి. రామారావు 2009 ఎన్నికల్లో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం నుంచి తెదేపా అభ్యర్థిగా పోటీ చేసి మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఒక కేసు కారణంగా రాజకీయ ఒడిదుడుకులకు గురైన ఆయనకు పార్టీ టికెట్ లభించలేదు. అయినప్పటికీ 2014 ఎన్నికల్లో కె.ఎస్. జవహర్ గెలుపుకు మద్దతుగా ప్రచారం చేశారు. 2019లోనూ తెదేపా అధిష్టానం మరోసారి మొండి చేయి చూపించింది. దీంతో అదే సంవత్సరం టి.వి. రామారావు వైకాపాలో చేరారు. కొవ్వూరు నుంచి వైకాపా తరఫున పోటీ చేసిన తానేటి వనితకు మద్దతుగా నిలిచారు. 2023లో వైకాపాకు రాజీనామా చేసి జనసేన పార్టీలో చేరారు.

# అన్నపై తమ్ముడి ఘాతుకం.. ఆపకుండా వీడియోలు తీసిన స్థానికులు!

మెదక్ జిల్లాలో దారుణ సంఘటన చోటుచేసుకుంది. మద్యం మత్తులో తమ్ముడు, అన్నపై గాజు సీసాతో కిరాతకంగా దాడి చేస్తుంటే స్థానికులు అడ్డుకోకుండా ఫొటోలు, వీడియోలు తీశారు. ఈ ఘటన కొల్చారం మండలం అంసానిపల్లిలో జరిగింది. వసురాం తండాకు చెందిన రమావత్ మంగ్యా, రమావత్ మోహన్ అన్నదమ్ములు. భూముల విషయంలో వీరిద్దరి మధ్య తగాదాలు ఉన్నాయి. దీనితో పాటు ట్రాక్టర్ అద్దె విషయంలోనూ ఇద్దరి మధ్య వివాదం ఉంది. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం అంసానిపల్లి కల్లు దుకాణంలో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. మత్తులో ఉన్న మోహన్ కల్లు సీసాను పగులగొట్టి మంగ్యాను పొడిచాడు. రక్తపు మడుగులో పడి ఉన్నప్పటికీ బండరాయితో మర్మాంగాలపై దాడి చేశాడు. ఆ తర్వాత మెడకు టవల్ చుట్టి బిగించాడు. అన్నపై మోహన్ దాడి చేస్తున్న సమయంలో చుట్టుపక్కల కొంతమంది ఉన్నప్పటికీ స్పందించలేదు.

# అమెరికా స్వాతంత్ర్య వేడుకలకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్‌లో జరిగిన అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తాజ్ క ృష? హోటల్‌లో 249వ అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లార్సన్‌తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందఠరేగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశం, అమెరికా మధ్య దౌత్య సంబంధాలు 1947లో ప్రారంభమై నేటి వరకు రాజకీయ, ఆర్థిక, వాణిజ్య, విద్య, సాంకేతిక రంగాల్లో మరింత ద ృఢంగా మారాయని అన్నారు. ఈ వేడుకలో భారత్-అమెరికా స్నేహ సంబంధాలను గుర్తు చేస్తూ, రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఢిల్లీలో భూప్రకంపనలు.. ఈ వారంలో రెండోసారి

దేశ రాజధాని న్యూఢిల్లీలో శుక్రవారం సాయంత్రం భూకంప ప్రకంపనలు సంభవించాయి. సాయంత్రం ఏడు గంటల సమయంలో హర్యానాలో 3.7 తీవ్రతతో భూకంపం సంభవించడంతో ఢిల్లీలో ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. ఝజ్జర్‌లో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు.రెండు రోజుల వ్యవధిలో హర్యానాలో ఇది రెండో భూకంపం. ఈ భూకంపం దాటికి ఢిల్లీతో పాటు సమీప ప్రాంతాల్లో ప్రకంపనలు వచ్చాయి.

# పొగాకు కొనుగోలు కా లేదన్న దిగాలుతో ఎర్రగుంట్లలో ఆగిన పొగాకు రైతు గుండె



## కొనుగోలు విషయాన్ని మంత్రి, కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళామంటున్న "బొజ్జా" రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 11 :** ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 13 ఎకరాల్లో పొగాకు పంటను సాగబడి చేశాడు. అయితే సాగుబడి చేసిన పొగాకు పంట చేతికొచ్చి చాలా కాలమైనప్పటికీ కొనుగోలుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురైన ఓ రైతు గుండె ఆగిపోయిన సంఘటన బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఎర్రగుంట్ల గ్రామంలో గురువారం రాత్రి జరిగింది. గ్రామస్తుల కథనం మేరకు ఈ సంఘటనకు సంబంధించిన పూర్వాపరాలు ఈ విధంగా ఉన్నాయి. ఎర్రగుంట్ల గ్రామానికి చెందిన బొబ్బల రమణారెడ్డి(53) అనే రైతు ఈ సంవత్సరం 13 ఎకరాల్లో పొగాకు పంటను సాగు చేశాడు. దాదాపు 180 క్వింటాళ్ల మేరకు పొగాకు దిగుబడి వచ్చింది ఒక్కొక్క ఎకరాను సాగు చేసుకునేందుకు లక్ష 35000 దాకా పెట్టుబడి అవు తుందని పొగాకు రైతులు పేర్కొంటున్నారు. ఈ లెక్కన రమణారెడ్డి లక్షల్లోనే పొగాకు సాగుకు ఖర్చు చేశాడని అంటున్నారు. గత సంవత్సరం క్వింటాలు పొగాకు ధర 13500 ఉండేదని ప్రస్తుత సంవత్సరం 9000 రూపాయల లోపే ఉందని రైతులు అంటున్నారు. పొగాకు కొనుగోలు కాకపోవడంతో పాటు పెట్టిన పెట్టుబడులు కళ్ళ ముందు తిరగడంతో రమణారెడ్డి తట్టుకోలేక తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యాడని రైతులు పేర్కొంటున్నారు. గత మూడు రోజుల కాలం నుండి రమణారెడ్డి దిగాలుగా ఉంటూ ఉండేవాడని గ్రామ రైతులు అంటున్నారు. ఈ విషయంలో తీవ్ర మనస్థాపానికి గురైన రమణారెడ్డి గుండె ఆగిపోయింది. గురువారం రాత్రి రమణారెడ్డి గుండెపోటుతో మ ృతి చెందారని తోటి రైతులు విచారమే వ్యక్తం చేస్తున్నారు. పొగాకు రైతు కుటుంబాన్ని వెంటనే ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తూ ఉన్నారు.

**మంత్రి కలెక్టర్ ద ృష్టికి తీసుకొని వెళ్ళామంటున్న "బొజ్జా"** రైతుల నుండి పొగాకు కొనుగోలు చేయాలన్న విషయాన్ని గత నెల 20న జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ, అదే నెల 28న మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకొని వెళ్ళాము అని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి పేర్కొన్నారు. ఎర్రగుంట్ల గ్రామంలో పొగాకు రైతు బొబ్బల రమణారెడ్డి మ ృతి పట్ల ముజా దశరథ రామ్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. నంద్యాల జిల్లాలో పొగాకు సాగుబడి ఆరు దశాబ్దాలుగా సాగుతుందని అన్నారు. పొగాకు పంటను వివిధ కంపెనీల ద్వారా నంద్యాల ఓర్వకల్లు చిలకలూరిపేట తదితరు కేంద్రాలలో కొను గోళ్లను సాగిస్తున్నాయని అన్నారు. కంపెనీలు రాతపూర్వకంగా మౌఖికంగా చేసుకున్న ఒప్పందాల ప్రకారమే కాకుండా వ్యవస్థీక ృతం కాని ఏజెంట్ల ద్వారా కూడా పొగాకు కొనక కొనుగోలు దశాబ్ద కాలంగా కొనసాగుతూ ఉందని అన్నారు. ఈ విధానం ప్రకారమే నంద్యాల జిల్లాలో రైతులు ప్రధానంగా కె ఎఫ్ సి రకం పొగాకును సాగు చేయడం జరుగుతూ ఉందన్నారు. కానీ ఏజెంట్లు ఈ సంవత్సరం పండించిన పొగాకు కొనుగోలు పై ఆసక్తి చూప ని కారణంగా కొనుగోలు చేయని పొగాకు సుమారు 60 కోట్ల రూపాయల మేరకు ఉంటుందని ఒక అంచనాన్ని బట్టి తెలుస్తుందని అన్నారు. రైతుల వద్ద ఉన్న పొగాకు కొనుగోలు చేపట్టకపోతే రైతులు మరీ ముఖ్యంగా కౌలు రైతుల పరిస్థితి చాలా దీనంగా మారుతున్న నేపథ్యంలో ఈ పంట కొనుగోలు పై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. పండించిన పొగాకు పంటను వాతావరణం నుండి రక్షించుకునే ఏర్పాటులో భాగంగా పంట పొలాలలోనే తాత్కాలికంగా ప్లాస్టిక్ సీట్ల కిందనే రైతులు నిలువ చేసుకుంటూ ఉంటారని అన్నారు. వర్షాకాలం మొదలైన నేపథ్యంలో ఈ పంటను రక్షించుకోవడం ఈ సంవత్సరానికి పంట పొలాలను తయారు చేసుకోవడానికి తెచ్చిన అప్పులు తీర్చడానికి ఈ సంవత్సరం పంట పెట్టుబడులకు కూడా ఈ పొగాకు తక్షణమే అమ్ము కోవాల్సిన పరిస్థితి రైతులకు ఉందన్నారు. పొగాకు రైతులు ఎదుర్కొంటున్న ఇలాంటి ఇబ్బందులను గురించి మంత్రి ఫరూక్ కలెక్టర్ ల ద ృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందన్నారు. ఎర్రగుంట్ల గ్రామంలో పొగాకు రైతు భూపాల రమణారెడ్డి మ ృతి చెందిన సంఘటన తర్వాత అయినా కొనుగోలు విషయంలో ప్రభుత్వం కళ్లు తెరవాలని బొజ్జా విజ్ఞప్తి చేశారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స చేయించుకున్న వారికి తన సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను ఎంపీ బస్తిపాటి నాగరాజు అందజేశారు... ఆస్పరి కి చెందిన సలీం భాషాకి వచ్చిన రూ.2,15,273 చెక్కు తో పాటు హొళగుంద కి చెందిన కురువ మహాలక్ష్మి కి వచ్చిన రూ.67,000 చెక్కును నగరంలోని తన కార్యాలయంలో ఎంపీ లబ్ధిదారులకు అందించారు..ఈ సందర్భంగా వారు సీఎంఆర్ఎఫ్ కింద డబ్బులు రావడానికి క ృషి చేసిన ఎంపీ నాగరాజుకి క ృతజ్ఞతలు తెలిపారు...అనంతరం ఎంపీ మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వం పేద ప్రజలకు సహాయం చేస్తుందన్నారు...

# యువత , 'విద్యార్థి దశ నుండే జనాభా నిర్వహణ పై అవగాహనా కలిగి ఉండాలి'

### - డా!! కె.వేణుగోపాల్, సీఈఓ, సెట్కూరు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా పెద్దపాడు ప్రభుత్వ ఆదర్శ కళాశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమములో సెట్కూరు సీఈఓ డా!! కె.వేణుగోపాల్ మాట్లాడుతూ యువత విద్యార్థి దశ నుండే జనాభా పెరుగుదలపై అవగాహనా కలిగి వుండాలి. ప్రపంచ బ్యాంకు సీనియర్ డెమోగ్రాఫర్ గా పని చేసిన డా!! జె.సి.జకారియా 1987 లో ప్రపంచ జనాభా 5 బిలియన్లు చేరుకున్న సందర్భంగా ప్రపంచ జనాభా దినోత్సవం ను జరుపుకోవాల్సిన ఆవశ్యకతను తెలియజెసారు. 1989 లో జూలై 11 వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవం ను ఐఖ్య రాజ్య సమితి గుర్తించింది అని తెలిపారు. ప్రపంచ జనాభా దినం కేవలం జనాభా సంఖ్య కు సంబంధించినది కాదని ప్రపంచ జనాభా పోకడలు, అభివ ృద్ధి పై వాటి ప్రభావం మరియు పర్యావరణం గురించి అవగాహన పెంచడం ప్రధాన లక్ష్యం అని, ప్రజలందరూ ముఖ్యంగా యువకులు పునరుత్పత్తి, ఆరోగ్యం, లింగ సమానత్వం, పేదరిక నిర్మూలన, తల్లి ఆరోగ్యం, బాలికల సాధికారత వంటి అంశాలపై ద ృష్టి పెట్టాలని తెలిపారు. 2025 నాటికీ భారత దేశ జనాభా 1.46 బిలియన్లకు చేరుకున్నదని అంచనా వేయబడిందని, దేశంలో పని చేసే వయసు కలిగినవారు 68 శాతం ఉన్నారని, వ ృద్ధుల జనాభా 7 శాతం ఉందని పురుషుల సగటు జీవిత కాలం 71 సంవత్సరాలు మహిళల సగటు జీవిత కాలం 74 సంవత్సరాలు గా అంచనా వేయబడినదని తెలిపారు. భారత దేశం సంతానోత్పత్తి రేటును తగ్గించడంలో గణనీయ పురోగతి సాధించిందని, 1970 లో దాదాపు ఐదుగురు పిల్లల నుండి నేటికీ రెండుకు చేరుకున్నదని, ఐతే ఇదే పరిస్థితి కొనసాగితే 40 సంవత్సరాల తరువాత జనాభా తగ్గుముఖం పడుతుందని, సంతానోత్పత్తి రేటు 1.5 కు చేరుకుంటుందని, ఇది ప్రమాదకర సంకేతాలను సూచిస్తుందని దీనిపై విస్త ృతంగా చర్చ జరగాలని, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టిందని తెలిపారు.విద్యార్థులకు వ్యాస రచన, వక ృత్వ, చిత్ర లేఖన పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ కళాశాల ప్రిన్సిపాల్ ఈరన్న రావు , సెట్కూరు పర్యవేక్షకులు శ్రీ శ్యాం బాబు మొదలగు వారు పాల్గొన్నారు



# కర్నూలు నగర అభివృద్ధి కి కృషి చేస్తున్నాం...





## పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్...

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూల్ నగర అభివ ృద్ధికి అన్ని విధాలుగా క ృషి చేస్తున్నాం అని పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 45వ వార్డు అశోక్ నగర్ నందు పలు కాలనీల కు చెందిన అభివ ృద్ధి పనులకు మంత్రి పూజా కార్యక్రమాలు నిర్వహించి పైలాన్ ను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్పొరేషన్ సాధారణ నిధులు 75.70 లక్షలు వెచ్చించి శ్రీనగర్( రూ49 లక్షలు ), అశోక్ నగర్(రూ17 లక్షలు )లలో మురుగు నీటి కాలువలు అభివ ృద్ధి చేయుటకు మరియు శ్రీక ృష? కాలనీ(రూ9.70 లక్షలు) యందు రోడ్డు ఎత్తు పెంచడానికి ఈ నిధులు వినియోగించడానికి అనుమతులు ఇచ్చామని మంత్రి తెలియజేశారు. ఈ సందఠరేగా కాంట్రాక్టర్ ను మూడు నెలల లోపల తీసుకున్న పనులు పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు. స్థానిక ప్రజలు మురళి , ప్రసాద్ తదితరులు స్థానిక సమస్యలను మంత్రి ద ృష్టికి తీసుకొని రాగా సమస్యలు అన్నియు తీర్చడానికి మరియు నగర అభివ ృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉన్నామని మంత్రి ఈ సందఠరేగా వారికి తెలియజేశారు. ఈ అభివ ృద్ధి పనుల పూజా కార్యక్రమంలో ఇన్చార్జ్ సూపరెంట్ ఇంజనీర్ శేషసాయి,డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గంగాధర్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి,45 వార్డు కార్పొరేటర్ మాణక్యమ్మ , ప్రసాద్, మురళీ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పారిశుద్ధ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి. ఏఐటీయూసీ .



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఈరోజు నంద్యాల కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం చైర్పర్సన్ కి , డిప్యూటీ కమిషనర్ కి ఇవ్వడం జరిగిందని ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు ,భూమని శ్రీనివాసులు పట్టణ అధ్యక్షులు,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు లక్ష్మీ ఓబులేసు మరియు పట్టణ అధ్యక్షులు రంజిత్, కార్యదర్శి ప్రతాప్, సహాయ కార్యదర్శి శివరాం, మస్తాన్,డోన్ చంద్రశేఖర్, జిలాన్ భాష,స్వామి రెడ్డి, గౌసు, అజయ్,రవి,ఉదయ్ తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు అనంతరం నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ సంక్షేమ పథకాలు వర్తించాలనిమున్సిపల్ కార్మికుల రిటైర్ అయిన వారి స్థానంలో మరణించిన వారి స్థానంలో వారి కుటుంబాలకే తిరిగి పనులు అప్పజెప్పాలని , కార్మికులకు పనిముట్లు అందివ్వాలని కార్మికులను సచివాలయాలకు బదిలీ చేసి కార్మికుల కొడతాను నివారించాలని కార్మికులకు పని భారం ఎక్కువ అయినందుకు కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు అని తెలిపారు.కావున డివిజన్ ఆఫీసులో ఏర్పాటుచేసి వారికి మాస్టారు అక్కడే ఏర్పాటు చేయాలని కోరారు .

# గర్భధారణల మధ్య అంతరం అవసరం

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** గర్భధారణల మధ్య అంతరం అవసరమని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాషా పేర్కొన్నారు..శుక్రవారం కలెక్టర్ గారి ఛాంబర్ లో ప్రపంచ జనాభా దినోత్సవం సందఠరేగా "ప్రపంచ జనాభా దినోత్సవం" మరియు "బాల్య వివాహాలను నిరోధించాలి" అనే అవగాహన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు... ఈ సందఠరేగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై 11 వ తేదీన "ప్రపంచ జనాభా దినోత్సవం" జరుపుకుంటామన్నారు.. అందులో భాగంగా ఈ సంవత్సరం "ప్రణాళికబద్ధమైన మాత ృత్వం కోసం గఠధారణల మధ్య ఆరోగ్యకరమైన సమయం మరియు అంతరం" అను నినాదంతో అవగాహన కార్యక్రమాలు జిల్లా అంతటా నిర్వహించాలని కలెక్టర్ వైద్య అధికారులను ఆదేశించారు... బాల్య వివాహాలు మరియు కౌమార గరాచే నివారణకు క ృషి చేయాలన్నారు. స్త్రీల ఆరోగ్యం మరియు విద్యపై ప్రత్యేక ద ృష్టి పెట్టాలన్నారు.. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా. పి. శాంతి కళా, జిల్లా కుష్టు, ఎయిడ్స్ నియంత్రణ అధికారి డా.ఎల్.భాస్కర్, సంచార వైద్యం నోడల్ అధికారి డా.ఏం.రఘు, జిల్లా టీకాకరణ అధికారి డా. వై.నాగ ప్రసాద్, ఆర్.బి.ఎస్.కె ప్రాజెక్ట్ అధికారి డా.మహేశ్వర ప్రసాద్, మాస్ మీడియా అధికారి పి.శ్రీనివాసులు శెట్టి, గణాంక అధికారి పి.హేమసుందరం తదితరులు పాల్గొన్నారు...



# స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్ ద్వారా

# పేద కుటుంబాలకు ఆసరా

## బోయ కౌలుట్లయ్య కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థికసాయం

## మార్గదర్శిగా ముందుకు వచ్చిన సుశీల నేత్రాలయ వైద్యశాల కంటి వైద్య నిపుణులు డా.సుధాకర్ రావు

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్ ద్వారా పేద కుటుంబాలను ఆదుకోవడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు... శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో స్వరా?ంధ్ర పి4 ఫౌండేషన్- మార్గదర్శి - బంగారు కుటుంబం కింద గోనెగండ్ల నివాసి బోయ కౌలుట్లయ్య అనే రైతు కుటుంబానికి కలెక్టర్ రూ.2 లక్షల చెక్ ను అందచేశారు.. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ పేదల బతుకుల్లో వెలుగు నింపేలా స్వరా?ంధ్ర పి4 ఫౌండేషన్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు... గోనెగండ్లకు చెందిన బోయ కౌలుట్లయ్య పేదరికం వల్ల ఇబ్బందులు పడుతుండడంతో బంగారు కుటుంబం గా గుర్తించి మార్గదర్శిగా ముందుకు వచ్చిన సుశీల నేత్రాలయ వైద్యశాల కంటి వైద్య నిపుణులు డా.సుధాకర్ రావు ద్వారా ఆర్థిక సాయం చేయడం జరిగిందన్నారు.. 2 లక్షల రూపాయల డబ్బుతో పాడి గేదెలను కొనుగోలు చేసి జీవన ఉపాధి కల్పించుకోవాలని కలెక్టర్ కౌలుట్లయ్యకు సూచించారు.. మంచి పాడి గేదెలను చూసి ఇప్పించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పశుసంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు.. మిగిలిన డబ్బుతో ఏవైనా లోన్ లు ఉంటే తీర్చేసుకుని వ్యవసాయం చేసుకోవాలని కలెక్టర్ రైతుకు తెలిపారు... బంగారు కుటుంబం గా గుర్తించిన కౌలుట్లయ్య కుటుంబానికి మార్గదర్శిగా సుశీల నేత్రాలయ వైద్యశాల కంటి వైద్య నిపుణులు డా.సుధాకర్ రావు గారు రూ.2 లక్షలు అందించడం అభినందనీయమని కలెక్టర్ డా.సుధాకర్ రావు గారిని అభినందించారు..అవకాశమున్న వారు ఈ విధంగా ముందుకు వచ్చి బంగారు కుటుంబాలకు ఆసరాగా నిలవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.. ఆర్థిక సాయమే చేయనక్కర్లేదని, బంగారు కుటుంబాలకు మెంటార్ గా విద్యా, ఉపాధి తదితర అంశాల్లో గైడెన్స్ ఇచ్చి వారికి తగిన సహకారం అందించవచ్చని కలెక్టర్ సూచించారు.. పారిశ్రామికవేత్తలు, వ్యాపారులే కాకుండా ఉద్యోగులు కూడా ముందుకు రావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.. పీ-4ను జయప్రదం చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన, ఆర్థికంగా అభివ ృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్ నిర్మాణం సాధ్యమవుతందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.. కార్యక్రమంలో సుశీల నేత్రాలయ వైద్యశాల కంటి నిపుణుడు డా.సుధాకర్ రావు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి పాల్గొన్నారు..

## కెసి కెనాల్ ఆయకట్టుకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలి.

### నంద్యాల జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేసిన రాయలసీమ సాగునీటి సాధన సమితి నాయకులు.



**పల్లె వెలుగు నంద్యాల.** ప్రక ృతి అనుకూలించి వర్షాలు పడటంతో కెసి కెనాల్ కింద లక్ష ఎకరాలలో మినుము, సోయాబీన్, మొక్కజొన్న తదితర ఆరుతడి పంటలను రైతులు సాగు చేయడం జరిగింది..సాగు చేసిన పంటలు పూత, పిందె దశలలో వున్నాయనీ, వాతావరణ పరిస్థితులు, ఎలీలీతుపవనాలు దోబూచులడుతుండంతో పంటలు ఎండిపోయే పరిస్థితి తద్వారా రైతాంగం తీవ్ర నష్టపోతుందని, ఎండిపోతున్న పంటలను కాపాడటానికి కెసి కెనాల్ కు నీటి విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా గారికి రాయలసీమ సాగునీటి సాధన సమితి నాయకులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి, బెక్కం రామసుబ్బారెడ్డి ఆద్వర్యంలో సమితి నాయకుల బ ృందం నంద్యాల జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ లో కలెక్టర్ గారిని కలిసి ఈ మేరకు వినతిపత్రం ఇచ్చారు. పంటలను కాపాడటానికి కెసి కెనాల్ కు నీటి విడుదల చేయాలని జలవనరుల శాఖ అధికారులకు 15 రోజుల కిందట విజ్ఞప్తి చేసినా స్పందన లేదని, బుధవారం కెసి కెనాల్ కార్యనిర్వాహక అధికారి ద ృష్టికి తీసుకొస్తే ఆయన నిర్లక్ష్య సమాధానంతో మనోవేదనకు గురయి తమరి దగ్గరకు వచ్చామని వారు వివరించారు. పంట కాలువల మరమ్మత్తులు ఎండాకాలంలో చేపట్టకుండా ఇప్పుడు మరమ్మత్తులు చేయడం వలన కాలువలకు నీళ్ళు రావడం ఆలస్యమవడంతో పిందె దశలో వున్న పంటలు దెబ్బతిని రైతులకు ఆర్థిక నష్టం చేకూరుతుందని వారు వివరించారు. నీళ్ళు వున్నప్పటికీ నీటిని వదలని జలవనరుల శాఖ అధికారుల తీరుతో రైతులు మనోవేదనకు గురవుతున్నారని రైతుల దయనీయస్థితిని అర్థం చేసుకుని కెసి కెనాల్ కు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కలెక్టర్ ని కోరారు. రైతు నాయకులు చెప్పిన విషయాలను సావధానంగా విన్న కలెక్టర్ గారు స్పందిస్తూ రేపు (శనివారం) సాగునీటి సలహా మండలి సమావేశం (ఐ ఏ బి) నిర్వహిస్తున్నామని రైతులు చెప్పిన విషయాలను పరిగణనలోకి తీసుకుని సమావేశంలో చర్చించి కెసి కెనాల్ కు నీటి విడుదలపై నిర?యం తీసుకుంటామని సమితి నాయకులకు తెలిపారు. రైతుల పట్ల సానుకూలంగా వ్యవహరించిన కలెక్టర్ కి సమితి నాయకులు ధన్యవాదాలు తెలిపారు. కలెక్టర్ ని కలిసిన బ ృందంలో సమితి నాయకులు చిన్న రామక ృషా?రెడ్డి, పట్నం రాముడు, మహేశ్వరరెడ్డి, నిట్టూరు సుధాకర్ రావు, చౌడేశ్వరరెడ్డి, బాచం వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇచ్చినా, మైనర్లు వాహనాలు నడిపినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవు .

### మైనర్ల కు వాహనాలు ఇస్తే వాహన యజమానుల పై చర్యలు .

### గత 6 నెలలో 640 కేసులు నమోదు.

### కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** జిల్లాలో మితిమీరిన వేగంతో వాహనాలు నడుపుతూ వారి వాహనాలకే కాక పక్కవారి వాహనాలకు సైతం ప్రమాదాలు తెచ్చిపెడుతున్న మైనర్ల పై చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక ద ృష్టి సారించామని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ శుక్రవారం తెలిపారు. 18 సంవత్సరాల కంటే తక్కువ వయసు కలిగిన మైనర్లు ద్విచక్ర వాహనాలు, ఇతర రకాల వాహనాలు నడిపినట్లు గుర్తిస్తే వారిపై మరియు వాహన యజమానులు, వారి తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. మైనర్లు వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించి ఆపి వారికి మొదటి తప్పిదముగా వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి వదిలివేయడం జరుగుతుందన్నారు. మరలా ఇలాగే వాహనాలు నడుపుతూ పట్టుబడితే రూ. 5 వేలు జరిమానా విధిచడం జరుగుతుందన్నారు. మరోసారి వాహనం నడుపుతూ ర్యాష్ డ్రైవింగ్ చేస్తే వారి తల్లిదండ్రులకు జైలు శిక్ష విధించడం జరుగుతుందన్నారు. మరలా మరలా అదే విధంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకి కారణమైతే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడమే కాక లైసెన్స్ ను జీవితాంతం రద్దు చేయడం జరుగుతుందన్నారు. మితిమీరిన వేగంతో, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసినా, సైలెన్సర్లు తీసి ద్విచక్ర వాహనాలతో విన్యాసాలు చేసి ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగించినా చట్టప్రకారం వారి పై కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ యొక్క పిల్లలకు వాహనాలు ఇచ్చే సమయంలో వారి వయసుకు తగ్గట్లుగా వారితో మెలగడం మంచిదని, మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలు జరిగితే ఆ ప్రమాదాలకు కారణమైన మైనర్ల తల్లిదండ్రులు, వాహన యజమానులపై పూర్తి చర్యలు తీసుకోబడతాయన్నారు. రహదారి ప్రమాదాలను అరికట్టి, ప్రజలందరూ సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరాలనే, ప్రజలందరూ జిల్లా పోలీసు వారికి సహకరించాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ విజ్ఞప్తి చేశారు. గత 6 నెలలో జనవరి 171 కేసులు , జరిమానా రూ. 91,485. ఫిబ్రవరి 398 కేసులు , జరిమానా రూ. 2,12,930. మార్చి 13 కేసులు, రూ. 65,455. ఏప్రిల్ 9 కేసులు రూ. 45,315, మే 30 కేసులు , రూ. 1,51050. జూన్ 19 కేసులు రూ. 95,665 మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు చేశారని జిల్లా ఎస్పీ తెలిపారు.

## నగర సమగ్రాభివ ృద్ధికి క ృషి

### నగరపాలక నూతన కమిషనర్ పి.విశ్వనాథ



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగర సమగ్రాభివ ృద్ధికి క ృషి చేస్తానని నగరపాలక సంస్థ నూతన కమిషనర్ పి.విశ్వనాథ అన్నారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో ఆయన కమిషనర్గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ.. పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని, రహదారుల విస్తరణ, స్వఛమైన తాగునీటి సరఫరా, అన్యాక్రాంతమైన పార్కు స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కాగా కమిషనర్కు అదనపు కమిషనర్ ఆర్జీవి క ృష?, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఇంచార్జి ఎస్ఈ శేషసాయి, అకౌంట్స్ ఆఫీసర్ చుండి ప్రసాద్, కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# సుపరిపాలనలో- తొలి అడుగు.

### దీపం పథకంలో భాగంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం .

### మంత్రి ఎన్ఎండీ ఫరూక్.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా 10 వ రోజు నంద్యాల 36 వార్డ్ లో వార్డ్ ఇంచార్జ్ మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ మంత్రి ఎన్ఎండి ఫరూక్ నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొనడం జరిగింది . ఈ సందరరేగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గతంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండగానే దీపం పథకం 1.0 అని పెట్టి మహిళా మణులు వంటింట్లో పడుతున్నటువంటి ఇబ్బందులను గ్యాస్ సిలిండర్ లు ద్వారా తీర్చారని, మరల మన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నారా చంద్రబాబు నాయుడు గతంలో ఏదైతే సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ ఉచితంగా అందిస్తామని హామీ ఇచ్చారో, ఆ హామీ నిలబెట్టుకుంటూ దీపం 2.0 పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. అలాగే ఆగస్టు 15 నుంచి మహిళలకు వారి వారి జిల్లాలలో ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం ఇవ్వడం జరిగిందన్నారు ఇలా ప్రతి ఒక్క పథకాన్ని అమలు చేయడం జరిగింది అన్నారు. అదేవిధంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు అధికారులు ప్రజలవద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకునే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల శ్రీ రాములు, పుల్లయ్య, 99 బూత్ కన్వీనర్లు సునీల్ కుమార్, బాబు, టీడీపీ నాయకులు రవి,విజయ్, రూబెన్, ప్రమోద్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మధ్యవర్తిత్వం పై వారోత్సవాలు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** సుప్రీం కోర్ట్ మధ్యవర్తిత్వ విభాగం సూచనల మేరకు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్థి వారి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి శుక్రవారం నాడు కర్నూలు బార్ అసోసియేషన్ నందు న్యాయవాదులకు మధ్యవర్తిత్వం ద్వారా కేసులను ఎలా పరిష్కరించాలో అనే దానిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ ఈ నెల 10 వ తేది నుండి 16 వ తేది వరకు ఉమ్మడి జిల్లాలలో మధ్యవర్తిత్వంపై అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. రెండవ రోజు భాగంగా కర్నూలు బార్ అసోసియేషన్ నందు న్యాయవాదులకు మీడియేషన్ వలన కలిగే లాభాలు అలాగే మీడియేషన్ ఉపయోగించి కేసులను త్వరగా ఎలా పరిష్కరించుతారో తెలియజేశారు. ఈ మీడియేషన్ ప్రక్రియ లో న్యాయవాదుల సహాయ సహకారాలు ఉంటే కేసులు ఎక్కువగా పరిష్కారమైతాయని తెలిపారు. కావున న్యాయవాదులందరూ ఈ మీడియేషన్కు సహకరించి ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా క ృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో కర్నూలు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హరినాథ్ చౌదరి, సెక్రటరీ వెంకటేశ్వర్లు మరియు హైకోర్టు బార్ అసోసియేషన్ మెంబర్ రవి గువేరా, మీడియేషన్ శిక్షణ పొందిన న్యాయవాదులు మరియు న్యాయవాదులు పాల్గొన్నారు.



## వందలాది మంది దౌత్యవేత్తలు, సివిల్ సర్వెంట్లకు ట్రంప్ ప్రభుత్వం షాక్!

డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం వందల సంఖ్యలో ఉన్నతాధికారులను తొలగించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ తొలగింపు జాబితాలో 1,107 మంది సివిల్ సర్వెంట్లు, స్థానికంగా పనిచేస్తున్న 246 మంది దౌత్యవేత్తలు ఉన్నారని సమాచారం. సంబంధిత వర్గాల సమాచారం మేరకు, వీరికి లేఆఫ్ నోటీసుల జారీ ప్రక్రియ ప్రారంభమైంది.

నోటీసులు అందుకున్న దౌత్యవేత్తలు, సివిల్ సర్వెంట్లు 120 రోజుల పాటు సెలవుల్లో ఉంటారని, ఆ తర్వాత వారిని అధికారికంగా ఉద్యోగం నుంచి తొలగించనున్నట్లు తెలుస్తోంది. అయితే, వీరిలో ఎక్కువ మందికి 60 రోజుల సమయం మాత్రమే ఇచ్చినట్లు సమాచారం. శాఖల పునర్వ్యవస్థీకరణలో భాగంగా దౌత్య ప్రాధాన్యతలపై ద ృష్టి సారించామని తాజా నోటీసుల్లో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ట్రంప్, విదేశాంగ మంత్రి మార్కో రుబియోతో పాటు వారి మిత్రపక్షాలు ఈ నిర?యాన్ని సమర్థిస్తున్నాయి. అయితే, ప్రస్తుత మరియు మాజీ దౌత్యవేత్తలు మాత్రం దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ చర్యల వలన విదేశాల్లో ఇప్పటికే ఉన్న ముప్పుతో పాటు భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యం బలహీనపడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఉద్యోగాల కోతలను నిలిపివేయాలని కోరుతూ అమెరికన్ ఫారెన్ సర్వీసెస్ అసోసియేషన్ గత నెలలోనే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. విదేశీ సేవలు అందించే ఈ విభాగానికి అంతరాయం కలిగించడం జాతీయ ప్రయోజనాలను ప్రమాదంలో పడేస్తుందని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికన్లపై దీని ప్రభావం పడుతుందని సంస్థ అధ్యక్షుడు టామ్ ఆందోళన వ్యక్తం చేశారు.

## ఢిల్లీలో భూప్రకంపనలు..

దేశ రాజధాని న్యూఢిల్లీలో శుక్రవారం సాయంత్రం భూకంప ప్రకంపనలు సంభవించాయి. సాయంత్రం ఏడు గంటల సమయంలో హర్యానాలో 3.7 తీవ్రతతో భూకంపం సంభవించడంతో ఢిల్లీలో ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. ఝుజ్జర్లో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు.

# ఆర్డీఎస్ ప్రాజెక్టు నిర్మాణానికి సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్



**వైసీపీ నాశనం చేస్తే.. కూటమి ప్రభుత్వం ముందు తీసుకెళ్తుంది**

**సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ చిత్రపటాలకు పాలభిషేకం**

**ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 11 2014–19లో రాజోలి డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్) ప్రాజెక్టును ఆ నాడు సీఎం చంద్రబాబు నాయుడు 1986 కోట్లతో మంజూరు చేస్తే, వైసీపీ ప్రభుత్వం ఆ ప్రాజెక్టు రివర్స్ టెండరింగ్ పేరిట నాశనం చేసిందని, రాయలసీమ బిడ్డగా సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆర్డీఎస్ ప్రాజెక్ట్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి అన్నారు. ఎమ్మిగనూరు పట్టణంలో సోమప్ప సర్కిల్ వద్ద పార్టీ నాయకులకు కలిసి సీఎం చంద్రబాబు , మంత్రి లోకేష్ చిత్రపటాలకు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పాలభిషేకం చేశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఆర్డీయస్, వేదవతి ప్రాజెక్టులను ముందుకు సాగించాలని అనుమతి ఇవ్వడంతో రాయలసీమ, ఎమ్మిగనూరు ప్రజల తరపున ఆయనకు పాదాభివందనం తెలుపుతున్నామని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా కొన్ని వేల ఎకరాలకు సాగు తాగునీరు పుష్కలంగా అందుతాయని తెలిపారు. మంత్రి నారా లోకేష్ గారు యువగళం పాదయాత్రలో చెప్పిన మాట ప్రకారం గా రాయలసీమ బిడ్డగా క్యాబినెట్లో ఈ ప్రాజెక్టులో చేర్చడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కూటమి పాలన సంక్షేమం అభివృద్ధిని సమానంగా తీసుకెళ్తూ పాలన కొనసాగుతుందని, రైతులకు మంచి చేసే కూటమి ప్రభుత్వం అని పేర్కొన్నారు. అతి త్వరలోనే అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని నాంది పలకడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య, పట్టణ అధ్యక్షులు మాచాని మహేష్, ఎమ్మిగనూరు నందవరం, గోనెగండ్ల మండలాల కన్వీనర్లు ఖాసీం అలీ, కేటీ. వెంకటేష్, తిరుపతయ్య నాయుడు, నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



# బాబు షూరిటీ మోసం గ్యారెంటీ





**ఆదోని వైఎస్ఆర్సిపి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం.**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి.**


**చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న మోసాలను గ్రామ గ్రామాల్లో పర్యటించి ప్రజలకు వివరించాలి.**

ఆదోని పల్లె వెలుగు జూలై 11 చంద్రబాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ' పేరుతో క్యూర్ కోడ్ ద్వారా మండల స్థాయి నాయకులు గ్రామాల్లో పర్యటించి సీఎం చంద్రబాబు నాయుడు మోసాలను ప్రజలకు వివరించాలి. ఆదోని నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం ఆదోని పట్టణంలోని రోషన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన సమావేశం లొ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి అధ్యక్షతన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆదోని నియోజవర్గ మాజీ ఎమ్మెల్యే వై సాయి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి, నియోజవర్గ మాజీ ఎమ్మెల్యే వై.సాయి ప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ మధు సుధన్ జిల్లా అధ్యక్షురాలు శశికళ మాట్లాడుతూ ఏడాది పూర్తయినా,అభివృద్ధి, సంక్షేమం శూన్యం కూటమి పాలనలో అంతా చీకట్లు కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పేదల జీవితాల్లో చీకట్లు నింపిందని మండల స్థాయిలో నాయకులు గ్రామాల్లో పర్యటించి సీఎం చంద్రబాబు నాయుడు మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. రెడ్ బుక్ కు భయపడేది లేదు అని రెడ్ బుక్ లను ఎన్నో చూసి రాజకీయాల్లో కొనసాగుతున్నామని,వైఎస్సార్సీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లు ఇలాంటి బుక్ లు అమలు చేసి ఉంటే టీడీపీలో ఎవరూ ఉండేవారు కాదన్నారు. ఈ విషయం సీఎం చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ కూడా బాగా తెలుసునన్నారు. అబద్దాలతో పాలన కొనసాగించడం ప్రజలను మోసం చేయడమే చంద్రబాబు ప్రభుత్వం అని,గత వైఎస్సా ర్సీపీ ప్రభుత్వంలో మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేసి పేదల ఇళ్లకు నవరత్నాలు చేర్చారన్నారు. అనంతరం 'చంద్రబాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ' పేరుతో క్యూర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరించారు. స్మార్టు ఫోన్ ద్వారా కూటమి ఇచ్చిన హామీలు ఎన్నీ ఎగ్గొట్టినవి ఎన్ని అనేది చూసుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా,నియోజవర్గ,మండల,గ్రామాల, అన్ని విభాగాల నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# రైళ్లల్లో ఆకస్మిక తనిఖీలు

**గంజాయి అక్రమ రవాణా నిర్మూలనకు కృషి.**





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ఈగల్ టీం ఐజి ఆకే రవి క ృష? ఐపియస్ ఉత్తర్వుల మేరకు కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ రైళ్ళల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని కర్నూలు పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్బంగా శుక్రవారం కాచిగూడ నుండి గుంటూరు కు కర్నూలు మీదుగా వెళ్లే గుంటూర్ ఎక్స్‌ప్రెస్ రైలు లో ( ట్రైన్ నెంబర్ 17254 ) ని బోగిలను తనిఖీలు చేశారు. గంజాయి, మత్త పదార్ధాల నిర్మూలనకు , అక్రమరవాణాను అరికట్టే విధంగా చర్యలు చేపట్టారు. డ్రగ్స్ పై సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు గాని , స్ధానిక పోలీసులకు లేదా డయల్ 112 కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని పోలీసు అధికారులు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా సమాచారం అందించాలని కోరారు. ఈ తనిఖీలలో ఈగల్ టీం ఎస్సై సుజన్ కుమార్, కర్నూలు టు టౌన్ ఎస్సై సతీష్ కుమార్ యాదవ్, ఈగల్ టీం పోలీసులు, డాగ్స్ స్క్వాడ్ పోలీసులు , రైల్వే ఆర్‌పీఎఫ్ , జి ఆర్ పి పోలీసులు పాల్గొన్నారు.

## ధర్మకర్తల సభ్యుల నియామకానికై నోటిఫికేషన్

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 11: బండి ఆత్మకూరు మండలంలో వివిధ దేవాలయాలకు సంబంధించి ధర్మకర్తల మండలి సభ్యుల నియామకానికై కమిషనర్ దేవాదాయ శాఖ విజయవాడ నుండి నోటిఫికేషన్ వెలువడిందని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగప్రసాద్ తెలిపారు. బండి ఆత్మకూరులోని లక్ష్మీ జనార్ధన స్వామి దేవస్థానమునకు భోజనం గ్రామంలోని ముక్తేశ్వర స్వామి దేవస్థానమునకు సంతదూరు గ్రామంలోని చెన్నకేశవ స్వామి దేవస్థానం లకు నూతన ధర్మకర్తల మండలి సభ్యుల నియామకాలు జరుగుతాయని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తెలిపారు. ఇందుకు ఆసక్తి కలిగి ఉన్నవారు ఒక్కొక్క దేవస్థానానికి 9 మంది సభ్యులకు మించకుండా ఈ నెల 30వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు దేవాదాయ అధికారి దేవాదాయ శాఖ రైతు నగరం నంద్యాల వారి కార్యాలయమునకు పంపుకోవాలని దేవస్థానముల కార్యనిర్వహణ అధికారి నాగప్రసాద్ తెలిపారు.

## అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 11 : బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఈనెపాడు గ్రామానికి చెందిన ఖాతా పెద్ద వెంకటసుబ్బయ్య (49) అను వ్యక్తి గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐ జగన్మోహన్ తెలిపారు. వెంకటసుబ్బయ్య తనకున్న రెండున్నర ఎకరం తో పాటు మరో పదమూడు ఎకరాలను కౌలుకు సాగు చేసుకుంటూ వాటికి ఖర్చులు ఎక్కువ కావడంతో అప్పులు ఎక్కువగా చేసి వాటి భరించలేక గురువారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఇంట్లో ఉన్న గడ్డి మందు తాగి నాడని ఎస్ఐ తెలిపారు. చికిత్స నిమిత్తం వెంకటసుబ్బయ్యను నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించగా కోలుకోలేక అక్కడే మరణించాడు అని తెలిపారు. దీని పై ఫిర్యాదు ఇచ్చిన రిపోర్టు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ జగన్మోహన్ వివరించారు.

## టిడిపి పాలనలో ప్రజలకు సంక్షేమ ఫలాలు

**టిడిపి నాయకుడు ముళ్ళ రజాక్.**



రుద్రవరం.పల్లె వెలుగు : టిడిపి ఏడాది పాలనలో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని టిడిపి నాయకుడు ముళ్ళ రజాక్ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రుద్రవరం మండలంలోని చిలకలూరు గ్రామంలో 169 బూతు పరిధిలో డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా టిడిపి నాయకుడు ముళ్ళ రజాక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు చిలకలూరు గ్రామంలో డోర్ టు డోర్ తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నామన్నారు. గ్రామంలో ఇప్పటికే ఎమ్మెల్యే సహకారంతో సిసి రోడ్ల నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు ఎమ్మెల్యే సహకారంతో చేపడుతామన్నారు. టిడిపి పాలనలో ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాముడు, సిరివెళ్ల హుస్సేన్ బాషా, ముళ్ళ అన్వర్ ,చాకలి రామగోపాల్ ,అన్వర్ సాహెబ్ ,ఆకుల నత్తి బాసు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత.



రుద్రవరం. పల్లె వెలుగు : నేడు రుద్రవరం మండలంలోని అన్ని విద్యుత్ సబ్ స్టేషన్ ల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రుద్రవరం మండల గ్రామ ప్రజలకు మరియు ఆల్ సబ్ స్టేషన్ ఆపరేటర్లకు తెలియజేయడం ఏమనగా రేపు 12 వ తేదిన రెండవ శనివారం కనుక సబ్ స్టేషన్ మెయింటనెన్స్ కలదు కావున ఉదయం 09-00 గంటల నుండి మధ్యాహ్నం 03-00 గంటల వరకు సప్లై ఉండదు కావున ప్రజలు రైతులు సహకరించవలసినదిగా కోరడమైనది. అలాగే త్రీ ఫేస్ సప్లై టైంని కూడా చేంజ్ చేయడం జరిగినది టైం 03-00 టు 09-00 :- 06-00 గంటలు మిగిలిన మూడు గంటల సప్లై షట్ డౌన్ పూర్తి అయిపోయిన తరువాత సప్లై ఇవ్వడం జరుగుతుంది అన్నారు.

## ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

**13వ వార్డు కార్వాన్ పేటలో సూపరి పాలన తొలి అడుగు కార్యక్రమం.**



ఆదోని పల్లె వెలుగు జూలై 11 సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఆదోని పట్టణంలోని కార్వన్ పేట్,13వ వార్డులో మాజీ శాసనసభ్యులు ఆదోని టిడిపి ఇన్చార్జ్, మీనాక్షి నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ప్రకటించ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించడం జరిగింది. ఈ సందరరేగా మాట్లాడుతూ పరామర్శల పేరుతో అశాంతి,అలజడులు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏపీలో సమర్థవంతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే జగన్ ఓర్వలేకపోతున్నారు. ఏపీకి పెట్టుబడులు వస్తుంటే వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి తట్టుకోలేకపోతున్నారు. కూటమి ఏడాది పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నాం కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తుండగా, జగన్ రెడ్డి రాష్ట్ర ప్రగతిని అడ్డుకునేందుకు చేస్తున్న కుట్రలను ప్రజలు గమనిస్తున్నారు రాష్ట్రం సమగ్ర అభివృద్ధి దిశగా పయనిస్తుండగా,కూటమి ప్రభుత్వం ప్రజలకు మరింత సంక్షేమం, సంతోషం అందించేందుకు కట్టుబడి ఉంది ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వార్డ్ నాయకులు పాల్గొనడం జరిగింది.



## గడివేముల మండలంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం

**ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి**



గడివేముల:- పల్లె వెలుగు మండల పరిధిలోని చిందుకూరు గడిగరేవుల, తిరుపాడు, కొరటమద్ది, గ్రామాలలో పాణ్యం శాసన సభ్యురాలు గౌరు చరిత రెడ్డి, తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్,ఏడాది సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రజలు మాపై నమ్మకంతో ఉన్నందుకే మమ్మల్ని గెలిపించి మా తెలుగుదేశం ప్రభుత్వానికి పట్టం కట్టారు, ఇచ్చి హామీల సూపర్ సిక్స్ పథకాల గురించి వారికి వివరంగా చెబుతూ ముందుకు సాగుతున్న ప్రభుత్వము తెలుగుదేశం ప్రభుత్వం ఎందుకంటే మాపై కూటమి ప్రభుత్వంపై చాలా నమ్మకంగా ఉన్న ఆంధ్ర రాష్ట్ర ప్రజలు అని అన్నారు . అలాంటి ప్రజలకు మేము ఖచ్చితంగా మేలు చేస్తామని హామీ ఇస్తున్నాం. ఈ సందరరేగా ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. రైతులు విద్యార్థులు తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు పెన్షన్లు తదితర అభివృద్ధి సంక్షేమ పథకాలు ఏడాది కాలంలోనే ప్రజా రంజకంగా నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డికి గ్రామ నాయకులు ఆధ్వర్యంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. వైసిపి మాటలు నమ్మే పరిస్థితిలో జనం లేరని అభివృద్ధిని అడ్డుకుంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ప్రతిపక్ష పార్టీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ స్థాయి అధికారులు మండల నాయకులు సత్యనారాయణ రెడ్డి, దిలీప్ కుమార్ రెడ్డి రమణారెడ్డి,,అనసూయమ్మ సుభద్రమ్మ, లక్ష్మీదేవి, భోజనం భాస్కర్ యాదవ్, కృష?మాచారి,కంది శ్రీనివాసులు, మండల నాయకులు టిడిపి కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# "వైద్య విద్యలో అంకితభావం ముఖ్యం"



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** వైద్య విద్య అన్నది కేవలం చదువుకోవడం మాత్రమే కాదని అంకితభావంతో కూడుకున్నదని వైద్య విద్యలో విద్యతో పాటు ప్రజల ఆరోగ్యం ముడిపడి ఉన్నదని ప్రజల ఆరోగ్యం పరంగా అత్యవసర పరిస్థితుల్లో సహాయం అందించి నపుడు వైద్యులను దేవుళ్ళ గా చూస్తారని కావున వైద్య విద్య నేర్పే గురువులకు ఎంతో బాధ్యత వుందని ఉత్తమ డాక్టర్లను సమాజానికి అందించాలని కోరారు. వైద్య విద్యార్థులకు వ హాజరు శాతం చాల ముఖ్యమని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. శనివారం కర్నూల్ మెడికల్ కాలేజీ సందర్శించిన ఆయన అక్కడ మీకు డాక్టర్ రఘునందన్ తో కలిసి వివిధ విభాగాల అధిపతులు ప్రొఫెసర్స్ తో కాలేజీలోని కానారేన్స్ హాల్ యందు సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్నూలు మెడికల్ కాలేజ్ యందు స్కిల్ ల్యాబ్ ఏర్పాటు చేస్తానని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఆరోగ్య శాఖ మాత్యులు శ్రీ సత్య కుమార్ యాదవ్ గారు వైద్య విద్య ప్రక్షాళనకు, ఆసుపత్రుల అభివృద్ధికి కట్టబడి ఉన్నారని అందుకు తగ్గట్టు గా పూర్తి సహకారం అందిస్తున్నారని ఆరు నెలల కాలంలో రాష్ట్రంలోని అన్ని మెడికల్ కాలేజీలను సందర్శించి రివ్యూ చేస్తామని తెలిపారు. మెడికల్ కాలేజీలో అభివృద్ధికి రీసెర్చ్ కార్యక్రమాలకు ప్రతి మెడికల్ కాలేజీకి కోటి రూపాయలు కేటాయిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మెడికల్ కాలేజీలలో అవసరమైన పారామెడికల్ కోర్సులకు ప్రతిపాదనలు పంపాలని వెంటనే అనుమతులు ఇస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న యోగాంధ్ర కార్యక్రమాన్ని అన్ని మెడికల్ కాలేజీలో విజయవంతంగా నిర్వహించామని, ఈసారి అన్ని మెడికల్ కాలేజీలు అధికారికంగా డాక్టర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించి సీనియర్ వైద్యులకు సన్మానాలను నిర్వహించమన్నారు. రాబోయే కాలంలో వైద్య కళాశాలల మధ్య సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు గేమ్స్ కు అధిక ప్రాధాన్యతను ఇస్తామన్నారు. మెడికల్ ఎగ్జామ్స్ ను పూర్తిస్థాయిలో పారదర్శకంగా నిర్వహిస్తున్నామని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని సెంటర్లలో ఆన్లైన్ వీడియో రికార్డింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. వైద్య కళాశాలలో సమస్యల పరిష్కారం కొరకు ఈఎంఈ హెల్త్ యూనివర్సిటీ సంయుక్తంగా కళాశాలలో రివ్యూ చేయడం ద్వారా అక్కడికక్కడే సమస్యల పరిష్కారానికి అవకాశం ఏర్పడిందని మొదటగా ఆ కార్యక్రమాన్ని కర్నూల్లోనే శ్రీకారం చుట్టామన్నారు. మెడికల్ కాలేజీలు ఆసుపత్రిలో జరుగుతున్న డెవలప్మెంట్ గురించి మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ ఆసుపత్రి సూపరిండెంట్ లు నెలకొకసారి సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించి వివరాలు తెలియజేయాలన్నారు. డిపార్ట్మెంట్స్ వారీగా రీసెర్చ్ కార్యక్రమాలపై అప్డేట్స్ ను ఈ పేపర్ ద్వారా ప్రచురణ చేయాలన్నారు. రెండు గంటలపాటు జరిగిన వివిధ విభాగాల అధిపతులు మరియు ప్రొఫెసర్స్ రివ్యూ లో ఆయా విభాగాల వారీగా ప్రజెంటేషన్ చేయగా వారి సమస్యలను వెంటనే వ్రాసుకుని తదనంతరం నిర్వహించిన కాలేజ్ డెవలప్మెంట్ కమిటీ సమావేశంలో ఆ సమస్యలకు పరిష్కారం గురించి పరిష్కార మార్గాలు సూచించడం జరిగింది. న్యూ లెక్చరర్ గ్యాలరీలో పీజీలు హౌస్ సర్జన్లు వైద్య విద్యార్థులతో వైస్ ఛాన్స్ లర్ ముచ్చటించడం జరిగింది అనంతరం వారి సమస్యల గురించి తెలుసుకొని త్వరలో వీరిని వీలైనన్ని సమస్యలు పరిష్కరిస్తామని తదుపరి సందర్శనలో హాస్టల్స్ సందర్శనని కూడా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ సూపరిండెంట్ డాక్టర్ నరసింహులు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సాయి సుధీర్, డాక్టర్ హరి చరణ్, డాక్టర్ రేణుక దేవి, డాక్టర్ విజయ ఆనంద్ బాబు, డాక్టర్ సింధియా శుభప్రద, డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ శ్రీరాములు, సిడిఎస్ కమిటీ సభ్యులు, ఏపీ ఎమ్ఐ డిసి ఇంజనీర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి కృతజ్ఞతలు తెలియజేసిన తల్లికి వందనం పథకం పొందిన విద్యార్థినిలు.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల స్థానిక 36 వార్డ్ నందు ఉన్న సెయింట్ జోసెఫ్ స్కూల్ ని ఆంధ్రప్రదేశ్ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సందర్శించడంతో అక్కడ తల్లికి వందనం పథకం పొందిన విద్యార్థినిలు మంత్రి ఫరూక్ కి కృతజ్ఞతలు తెలియజేశారు . అలాగే అక్కడ ఉన్న సిస్టర్స్ ను అడిగి తల్లికి వందనం లబ్ధిదారుల వివరాలు తెలుసుకున్నారు . చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ ప్రకారం ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది వారి చదువు కోసం తల్లికి వందనం పథకం అమలు చేశామని ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ తెలియజేశారు



# శక్తి యాప్ వలన కలిగే ప్రయోజనాల గురించి విస్తృత అవగాహన కార్యక్రమాలు.

**అత్యవసర సమయాల్లో మహిళల రక్షణ కొరకు ఏర్పాటుచేసిన శక్తి యాప్ వాట్సాప్ నంబర్ 7993485111.**

**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లా వ్యాప్తంగా మహిళల భద్రత కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన శక్తి యాప్ డౌన్లోడ్ రిజిస్ట్రేషన్ మరియు శక్తి యాప్ వాట్సాప్ నంబర్ పై పాఠశాలలు,కళాశాలలో పోలీస్ సిబ్బందితోపాటు శక్తి టీం బృందాలు విస్తృతంగా పర్యటించి అవగాహన కల్పించాలనే జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు నేడు జిల్లావ్యాప్తంగా విస్తృతంగా అవగాహన కల్పించారు. శక్తి టీం బృందాలు జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు రైల్వే స్టేషన్, షాపింగ్ మాల్స్, అంగన్వాడీ కేంద్రాలు,నంద్యాల పట్టణ కేంద్రంలోని వివిధ వివిధ మహిళా వసతి గృహాలు మరియు ముఖ్యమైన కూడళ్లలో ప్రజలతో పాటు విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. శక్తి యాప్ మహిళల సెల్ ఫోన్లలో డౌన్లోడ్ చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా రక్షణ ఉంటుందని ప్రతి ఒక్కరు శక్తి యాప్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని శక్తి టీం బృందాలు తెలియజేశారు. అత్యవసర పరిస్థితులలో పోలీస్ స్టేషన్ కు వెళ్లవలసిన అవసరం లేకుండా శక్తి ద్వారా డయల్ 112 మరియు ఎస్ ఓ ఎస్ బటన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులకు మరియు మహిళలకు శక్తి వలన కలిగే ప్రయోజనాల గురించి గోడప్రతుల ద్వారా అవగాహన కల్పించారు. విద్యార్థిని విద్యార్థులు, మహిళలతో పాటు ప్రజలు అత్యవసర సమయాల్లో నేరుగా పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసేందుకు పోలీసు శాఖ ప్రజలకు మరింత సేవలు అందించడంలో భాగంగా




శక్తి వాట్సాప్ నంబర్ 799348511 నంబర్ సేవ్ చేసుకొని పోలీసు వారి సేవలు పొందవచ్చునని తెలియజేశారు.

పై వాట్సాప్ నంబర్ కు కాల్స్ లేదా మెసేజ్ చేసిన కొద్ది నిమిషాల్లోనే శక్తి టీం బృందాలు స్పందించి ఆపదలో ఉన్న వారి చెంతకు వెళ్లి రక్షణ కల్పిస్తారని ఈ సేవలో 24 గంటలు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. ఎక్కడైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుచున్న , ఎవరైనా పోలీస్ వారి నిబంధనలను ఉల్లంఘించిన,ఈవ్ టీజింగ్, బాల్య వివాహాలు, సైబర్ క్రైమ్ నేరాలు, వరకట్న వేధింపులు, ప్రేమ పేరుతో జరుగుచున్న మోసాలు, మహిళలు/చిన్నపిల్లలపై జరిగే నేరాల గురించి తెలిసిన వెంటనే 112,181,1098,1930 మొదలగు టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని మరియు సమాజంలో బాధ్యత గల పౌరులుగా ఉండాలని పోలీస్ సిబ్బంది మరియు శక్తి టీం బృందాలు అవగాహన కల్పించారు.

# మంత్రి, ఎంపీలను కలిసిన కమిషనర్





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగరపాలక సంస్థ నూతన కమిషనర్గా నియమితులైన పి.విశ్వనాథ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, ఎంపీ బస్తిపాటి నాగరాజులను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం నగర అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

# సంపద కన్నా సంస్కారం గొప్పది.

## డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, తితిదే.

## ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు.



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** సంపద కన్నా సంస్కారం గొప్పదని, సంస్కారము సంపద నందిస్తుందని, సంపద సంస్కారాన్నందించదని, నేటి యువత సంపదను వరించి, సంస్కారమును వదలిపెడుతున్నారని , సంస్కారం కొరవడినచో సంపదయే ఆపదకు కారణమవుతుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో పాణ్యం మండలం, తమ్మరాజు పల్లి గ్రామంలోని శ్రీ రామేశ్వరస్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు గోపూజ మరియు కుంకుమార్చనలతో ఘనంగా ముగిశాయి. గుంటూరు జిల్లా, నంబూరు శ్రీ కాళీవనాశ్రమం పురాణ ప్రబోధకులు శ్రీనివాస రామానుజదాసు చేసిన శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై చేసిన ప్రవచనాలు భక్తులను మంత్ర ముగ్దులను చేశాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బత్తుల విజయలక్ష్మి శేషారెడ్డి, ఎం.పి.టి.సి. ముచ్చు వెంకటేశ్వర్లు, కాకర్ల మధు, బత్తుల పార్థసారథి, విశ్రాంత ఆర్.ఐ. వెంకటరామిరెడ్డి, దుబాయి శ్రీను, మల్లెల వెంకటసుబ్బయ్య, శ్రీ రామేశ్వరస్వామి భజన బృందంతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కార్మికులు ఐఎన్టీయూసీలో చేరిక

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూల్ మున్సిపల్ కార్పొరేషన్ వీధిదీపాల మరమ్మత్తుల విభాగం సభ్యులు శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు బి బతుకన్న సమక్షంలో జిల్లా ఐ ఎన్ టి యు సి కార్మిక సంఘంలో చేరారు. అనంతరం జిల్లా అధ్యక్షులు బి బతుకన్న మాట్లాడుతూ కర్నూల్ మున్సిపాలిటీ ఇంజనీరింగ్ ఎలక్ట్రికల్ కార్మికులు ఈరోజు నూతనంగా ఐఎన్టీయూసీలో చేరడం చాలా సంతోషంగా ఉందనీ ఎందుకంటే కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు చాలా ఉన్నాయనీ. ఈ సమస్యలన్నీ పరిష్కరించుకోవడానికి ఐఎన్టియుసి లో జాయిన్ కావడం జరిగింది వారి జీతాలు నాలుగు నెలలైనా ఇవ్వకుండా ఉండడం వారి యొక్క కుటుంబంలో చాలా ఇబ్బందులు పడుతున్నారని పిల్లల ఫీజులు కట్టలేక ఇంటి కిరాయిలు కట్టలేక ఇంట్లో పోషణ లేక జీతాలు రానందున ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని మున్సిపల్ కమిషనర్ వారిని ఏఈ, డిఈ, ఎన్నిసార్లు కలిసినా ప్రయోజనం లేకపోవడం చాలా బాధాకరని ఈ రోజుల్లో ఏరోజు కూలి ఆరోజు ఇస్తేనే పూట గడవడం కష్టంగా ఉన్న ఈ రోజుల్లో నాలుగు నెలలైనా జీతాలు రాకుంటే ఏ విధంగా బ్రతకాలని మున్సిపల్ కమిషనర్ వీరి సమస్యలు త్వరలో పరిష్కరించాలని 19000 నుండి 12 వేలకు తగ్గించినారని వారికి రోజు కూలి మాదిరిగా పని చేయించు కుంటున్నారు. వారికి పిఎఫ్ సౌకర్యం లేదు, ఈఎస్ఐ సౌకర్యం లేదు ప్రమాదాలు జరిగితే సెలవులు ఇవ్వడం లేదు. గవర్నమెంట్ సెలవులో కూడా పని చేయించుకుంటున్నారు కానీ అదనపు జీతం ఇవ్వడం లేదని ఈ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్లో చేసే




కార్మికుల సమస్య చాలా దయనియంగా మారిందని నూతన కమిషనర్ ఈ కార్మికుల సమస్యలు తెలుసుకొని తొందరగా వారికి జీతాలు ఇవ్వాలని ఐఎన్టీయూసీ తరఫున కోరుచున్నామని బతుకన్న తెలియజేశారు. దాదాపు 20 మంది మున్సిపల్ కార్మికులు సురేష్ గారితో పాటు 20 మంది కార్మిక సోదరులు ఐ ఎన్ టి యు సి కార్మిక సంఘంలో చేరారు. మాజీ డిసిసి అధ్యక్షుడు కే బాబు రావు గారు జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు బతు కన్న , ఐ ఎన్ టి యుసి సిటి అధ్యక్షుడు రేపల్లె ప్రతాప్ కాంగ్రెస్ నాయకుడు సయ్యద్ నవీద్ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు లాజరస్ వారికి ఐ ఎన్ టి యు సి కండవాలు వేసి పార్టీలోనికి ఆహ్వానించారు.

# కంది మరియు జొన్న ఉచిత మినికిట్స్ పంపిణీ.

**సి బెళగల్ పల్లెవెలుగు జూలై 11** సి బెళగల్ మండలం పరిధిలోని అన్ని గ్రామాల రైతులకు ఖరీఫ్ సీజన్లో ఇంకా ఎవరైనా సాగు చేయని రైతులకు ఉచిత మినికిట్స్, కందులు %ా=+% -52, రకం మరియు జొన్నలు, మినుములు రైతులకు ఇవ్వడం జరుగుతుందని కావలసిన రైతులు తమ గ్రామంలోని రైతు సేవా కేంద్ర ఇన్చార్జిలను సంప్రదించాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ రైతులకు తెలియజేశారు.రైతులకు వ్యవసాయ అధికారి ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం మరియు వాతావరణ బీమా కింద ప్రత్తి ఎకరం నకు 2000/- రూ వేరుశనగ పంటకి ఎకరం నకు 560/- రూపాయలు చెల్లించి పంటల బీమా పథకం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ నెల 15 వ తేదీ చివరి గడువు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది వీఏఏ ప్రవీణ్ కుమార్ మరియు రైతులు పాల్గొన్నారు.



# మధ్యవర్తిత్వంతో కేసులను పరిష్కరించుకోవాలి

**ఆదోని పల్లె వెలుగు జూలై 11** పేదవారికి చట్టం లో మధ్యవర్తిత్వం చేసుకొని త్వరగా పరిష్కరించుకునే మార్గంగా ఏర్పాటు చేసుకున్న ఈపీసీలో సెక్షన్ 89 చట్టాన్ని అనుగుణంగా రాజీమార్గంలో ఇరువర్గాలు మధ్యవర్తితం తో కేసులు పరిష్కరించుకోవాలని ప్రజలకు జిల్లా జడ్జి ఆదేశాల మేరకు తెలియజేస్తున్న ఆదోని సీనియర్ న్యాయవాది జిల్లాకు నామినేషన్ నెంబర్ మమత లోకేష్ కుమార్ అలాగే రామాంజనేయులు న్యాయవాది మండల్ లీడర్ మధురై వీరేష్ కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



# ఏపీ మోడల్ స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు

## పాఠశాలలోని సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్న ఎంపీ.

**ఆదోని పల్లె వెలుగు జూలై 11** కర్నూలు జిల్లా ఆస్పరి మండలం పుటకలమర్రి గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్ ను ఎంపీ బస్తిపాటి నాగరాజు ఆకస్మిక తనీకి చేశారు.పాఠాశాలలో విద్యా బోధన,మధ్యాహ్నం భోజనం అమలవుతున్న తీరును,అక్కడి వసతుల పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ గ్రామాల నుంచి పాఠశాలకు వచ్చే తమకు బస్సు సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నామని ఎంపీ కి వినవించుకున్నారు.బస్సు సౌకర్యం కలిపించడం తో పాటు పాఠాశాలకు కాంపౌండ్ వాల్ ను ఏర్పాటు చేయాలని కోరగా, సమస్యల పరిష్కరానికి కృషి చేస్తానని తెలిపారు.ఆనంతరం రికార్డులను పరిశీలించిన ఆయన విద్యార్థులకు అర్థమయ్యే రీతీలో బోధించడంతో పాటు,విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా కృషి చేయాలనీ ప్రిన్సిపల్ సమీరాను కోరారు.



# కూటమితోనే అభివృద్ధి సాధ్యం.

## తెదేపా నేత మహేశ్వర్ రెడ్డి..



**మహానంది, పల్లె వెలుగు** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని గాజులపల్లె తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల యూనిట్ ఇన్చార్జి గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం బసాపురం గ్రామంలో పదవరోజు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సుపరిపాలన తొలి అడుగు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ప్రజలకు ఉచితంగా ఇస్తున్నారని, ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం ఇవ్వడం జరిగిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు, హుస్సేన్ భాష, హుస్సేన్ బాషా, మునీర్ బాషా, మునాఫ్, కె ఎస్ ఎస్ సభ్యుడు ఇరాన్, టీడీపీ కార్యకర్తలు, చాంద్, హుస్సేన్ భాష, షబ్బీర్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం..

## -విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి.



**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం గ్రామాల్లోని అన్ని సబ్స్టేషన్లలో 5 గంటల పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని మండల విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. రెండవ శనివారం సందర్భంగా, విద్యుత్ సబ్స్టేషన్లలో మెయింటెన్స్ కారణంగా, ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. అలాగే రైతులకు త్రీఫేస్ సప్లై రాత్రి 12 గంటల నుంచి ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# నంద్యాల ఉప విద్యాశాఖాధికారి మొహమ్మద్ బేగ్ మరియు టీచర్లపై విచారణ చేపట్టాలి: బి.టి.ఎఫ్



**పల్లెవెలుగు జూలై 11 నంద్యాల** రేవనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేయుచున్న హిందీ టీచర్ కొప్పెర సతీష్ కుమార్ పై విచారించి నివేదిక ఇవ్వాలని అప్పటి నంద్యాల ఉప విద్యాశాఖాధికారిగా పనిచేసిన అప్పటి మహమ్మద్ బేగ్ ను పలుమార్లు కర్నూలు డిఇఓ ఆదేశాలు జారీచేయడం జరిగిందని బహుజన టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు సతీష్ కుమార్ తెలిపారు. కె. సతీష్ కుమార్ మాట్లాడుతూ విచారణలో ఆరోపణలు ఎదుర్కొంటున్న సతీష్ కుమార్ అను నా స్టేట్మెంట్ రికార్డు చేయకుండానే 27.12.2023న సాయంత్రం 05:30 గంటలకు సెయింట్ జోసెఫ్ హైస్కూల్, నంద్యాలలో రహస్యంగా సమావేశం కావాలని కె.శివయ్య, యన్. శ్రీనివాసులు. డి. మౌలాలి, కె. క్రిషా?రావు, కె. సాంబశివుడు, ఎస్. చంద్రశేఖర్, ఎన్.వి. భాస్కర్ రెడ్డి, బిపి వెంకటేశ్వర రెడ్డి, యం. రామచంద్రా రెడ్డి కలిసి తప్పుడు మరియు మోసపూరిత స్టేట్మెంట్లు రికార్డు చేసుకొని ఒక కుట్రపూరితంగా కె. సతీష్ కుమార్ కు నష్టం చేకూర్చేలా అపరాధిక కుట్రదారులలో కలిసి కుట్ర పన్ని తప్పుడు విచారణ నివేదిక కర్నూలు డిఇఓ కు 02.01.2024న సమర్పించడం జరిగిందని, ఇది చట్టరీత్యా నేరమని అంతేకాకుండా మనేకా గాంధీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా 1978 లో ఇచ్చిన సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం తప్పుడు రిపోర్టు చెల్లదని తెలిపారు.

ఈ విషయంలో బాధ్యులందరిపై శాఖాపరమైన చర్యలకు సిఫారసు చేయాలని మరియు క్రిమినల్ కేసు నమోదుకై సిఫారసు చేయాలని 10.04.2024న విద్యాశాఖ కమీషనర్, ఆర్జేడీ లకు పిర్యాదు చేయగా, వారు విచారించి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీచేశారని తెలిపారు.

విచారణకు సంబంధం లేని వ్యక్తులతో కలిసి వారితో తప్పుడు స్టేట్మెంట్స్ రికార్డు చేసి తప్పుడు/మోసపూరిత విచారణ నివేదిక సమర్పించిన మొహమ్మద్ బేగ్ మరియు వారికి సహకరించిన టీచర్లు కె.శివయ్య, యన్. శ్రీనివాసులు. డి. మౌలాలి, కె. క్రిషా?రావు, కె. సాంబశివుడు, ఎస్. చంద్రశేఖర్, ఎన్.వి. భాస్కర్ రెడ్డి, బిపి వెంకటేశ్వర రెడ్డి, యం. రామచంద్రా రెడ్డి లపై బహిరంగంగా విచారించి తద్వారా శాఖాపరమైన చర్యలకు సిఫారసు చేయాలని మరియు క్రిమినల్ కేసు నమోదుకై సిఫారసు చేయాలని నేడు నంద్యాల డీఈఓ జనార్ధన్ రెడ్డి కి వినతిపత్రం సమర్పించినట్లుతెలిపారు.కె. సతీష్ కుమార్, జిల్లా అధ్యక్షులు, %దీఖీ %సెల్ : 70934 64562

# చెత్తా రహిత నగరంగా తీర్చిదిద్దుతాం

## స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్

## డోర్‌టుడోర్ చెత్త సేకరణ వంద శాతం నిర్వహిస్తాం

## చెత్తా సేకరణకు 91 ఎలక్ట్రిక్ వాహనాలు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు నగరంలో అనేక మార్పుచేర్పులకు శ్రీకారం చుట్టి చెత్తా రహిత నగరంగా తీర్చిదిద్దుతామని స్వఛారేధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. శుక్రవారం ఆయన నగరంలోని గార్గేయపురం, జొహరపురం ప్రాంతాల్లో డంప్ యార్డులను పరిశీలించారు. అనంతరం నగరపాలక కార్యాలయంలో కమిషనర్ పి.విశ్వనాథతో కలిసి మున్సిపల్ అధికారులతో సమావేశమయ్యారు. తర్వాత విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పట్టాభి మాట్లాడుతూ.. కర్నూలును చెత్తా రహిత నగరంగా తీర్చిదిద్దుతున్నామని, ఆ దిశగా పలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చెత్తా సేకరణకు 91 ఎలక్ట్రిక్ వాహనాలను టెండర్ పిలిచామని, రెండు మూడు నెలల్లో నగరానికి వస్తాయన్నారు. జొహరపురం, గార్గేయపురం డంప్ యార్డుల్లో లెగసి, సాలిడ్ వెస్టేజ్ మేనేజ్మెంట్ ప్లాంట్లను పరిశీలించి, అధికారులకు తగు సూచనలు చేసినట్లు పేర్కొన్నారు. జోహరపురం డంప్ యార్డులో చెత్త నుండి 15 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గార్బేజ్ ట్రాన్సపోర్ట్ సిస్టం (జిటియస్) త్వరలో తీసుకోరాబోతున్నామని, అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. దానికోసం రెండు వాహనాలు మంజూరు చేస్తున్నామని, తద్వారా చెత్తా సేకరణ వాహనాల ప్రయాణం తగ్గించవచ్చని తెలిపారు. నగరంలో నుండి 200-220 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుందని, కర్నూలుతో పాటు పరిసర పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో చెత్తా నిల్వ లేకుండా వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ నిర్మాణానికి టెండర్ పిలవడం జరుగుతుందన్నారు. వేస్టేజ్‌తో వచ్చే సంవత్సరం 4 లక్షల టన్నుల ఎరువులను తయారు చేసి 50 మార్కెటింగ్ సంస్థల ద్వారా రైతులకు పంపిణీ చేస్తామన్నారు. వేస్ట్ ఫ్యాకల్టీ, వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ల నిర్మాణ ప్లాంట్లను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కర్నూల్ నగరం స్వఛ్ సర్వేక్షన్లో మంచి ర్యాంకు సాధించాలని ఆకాంక్షించారు. నూతనంగా తీసుకొచ్చే ఎలక్ట్రిక్ వాహనాల్లో క్లాప్ ఆటో డ్రైవర్లకు ప్రాధాన్యతను ఇస్తామన్నారు. గతంలో జరిగిన అవకతవకలు, అవినీతిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష?, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. %ఇ



# మహానందీశ్వరునికి పల్లకి ఉత్సవం



**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకిలో కొలువు తీర్చి ఆలయ వేద పండితులు రవిశంకర అవధాని, నాగేశ్వర శర్మ, శాంతరామ్ భట్, హనుమంతరావు శర్మలు అర్చకులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో మేళతాళాలతో పల్లకి సేవ నిర్వహించారు. ఈ పల్లకి ఉత్సవ కార్యక్రమంలో భక్తులు పాల్గొని, స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

# కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజల అభివృద్ధి.



**రుద్రవరం. పల్లె వెలుగు :** కూటమి ప్రభుత్వ హయాంలోనే ప్రజల అభివృద్ధి చెందుతున్నారని కూటమి నాయకులు మాజీ సర్పంచ్ పోలా గురుమూర్తి, నాయకులు గంతి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రం రుద్రవరంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే భూమాఅఖిల ప్రియ ఆదేశాల మేరకు డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వము అమలుపరుస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో రుద్రవరం టిడిపినాయకులు గంతి సురేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపీ మద్యం కుంభకోణం కేసులో కోర్టు కీలక ఆదేశాలు!

ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితులుగా ఉన్న వారి ఆస్తులను జప్తు చేసేందుకు విజయవాడ కోర్టు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు రూ. 32 కోట్ల విలువైన ఆస్తులను సీజ్ చేయడానికి అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతివాదులకు ఆగస్ట్ 1వ తేదీ లోపు నోటీసులు ఇవ్వాలని కేసు దర్యాప్తు చేస్తున్న అధికారికి న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. జప్తు చేయనున్న వాటిలో, గతంలో ఎన్నికల సమయంలో చిల్లకల్లు వద్ద పట్టుబడిన రూ. 8 కోట్ల నగదు కూడా ఉంది. అలాగే డిస్టిలరీలు, నిందితుల అనుమానాస్పద లావాదేవీలకు సంబంధించిన ఆస్తులు ఉన్నాయి.

# గురువుల స్థానం ఎంతో ఉన్నతమైనది



**హొళగుంద. పల్లె వెలుగు జులై 11** సమాజంలో గురువుల స్థానం ఎంతో ఉన్నతమైనదని బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం దేశి డీలర్ అన్నారు. శుక్రవారం బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం లో జరిగిన దేశీ డీలర్ శిక్షణ కార్యక్రమంలో శిక్షణ అందిస్తున్న దేశి ప్రోగ్రాం ఫెసిలేటర్ డి. జయచంద్రను గురు పౌర?మి సందర్భంగా గురువుకు దేశి డీలర్లు పూలమాలతో, శాలువాతో సన్మానం చేశారు. అనంతరం వారుమాట్లాడుతూ ఎంతోమంది దేశాధినేతలు, ఉన్నత వర్గాలు, మేధోసంపత్తి కలిగిన వారంతా ఉపాధ్యాయుడి దిశానిర్దేశంలోనే కొనసాగినారని వారు వివరించారు. ఎంత ఎదిగినా, ఎందులో రాణించిన గురువులను పూజించడం మాత్రం మరవద్దని అన్నారు.

# బూత్ లెవెల్ అధికారుల పాత్ర కీలకం



**హొళగుంద. పల్లె వెలుగు జులై 11** అధికారులదే కీలక పాత్ర అని శిక్షణ కర్త చందు నాయక్, ఆలూరు ఎన్నికల అధికారి అజయ్ కుమార్, ఆలూరు ఎన్నికల డిటి దీప, ఇంచార్జ్ తహసీల్దార్ నిజముద్దీన్ పేర్కొన్నారు. హొళగుంద లోని ఎంపీడీవో సమావేశ భవనంలో శుక్రవారం జరిగిన బూత్ లెవల్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...తమకు కేటాయించిన పోలింగ్ స్టేషన్ పరిధిలోని ఇళ్లను సర్వే చేసి, కొత్త ఓటర్లను నమోదు చేయాలని సూచించారు. ఓటరు జాబితాలో తప్పులు ఉంటే, సరిదిద్దాలని చెప్పారు. అన్ని రకాల సమాచారాన్ని యాప్ లో నమోదు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సూపెర్వైజర్ లు, బూత్ లెవెల్ అధికారులు పాల్గొన్నారు.

# మహానందీశ్వరుని సేవలో జడ్జి పూజలు..



**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో కర్నూలు జిల్లా నాల్గవ అదనపు సెసన్స్ జడ్జి లీలావతి పూజలు నిర్వహించారు. శుక్రవారం ఆమెకు అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని, అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

# కార్పొరేట్ ప్రైవేట్ యాజమాన్యాలకు తొత్తుగా మారిన విద్యాశాఖ ఇంటర్ బోర్డు అధికారులు

## పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న

**కడప ఇన్చార్జ్ జూలై 11 పల్లె వెలుగు** కడప అన్నమయ్య జిల్లాలో కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు మరియు జూనియర్ కళాశాలల యాజమాన్యాల ఫీజుల దోపిడీని అరికట్టడంలో విద్యాశాఖ మరియు ఇంటర్ బోర్డు అధికారులు పూర్తిగా వైఫల్యం చెంది యాజమాన్యాలకు తోత్తుగా మారారని పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న ఆరోపించారు. గురువారం పిడిఎస్ యు రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు ఎన్.నాగేశ్వరరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న మాట్లాడుతూ.. ఉమ్మడి కడప, అన్నమయ్య జిల్లాలో కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలు మరియు జూనియర్ కళాశాలల యాజమాన్యాలు ఇష్టానుసారంగా విచ్చలవిడిగా వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్న విద్యార్థి యువజన సంఘాలు అనేక సార్లు ఫిర్యాదు చేసిన ఎటువంటి విచారణ కూడా ఆకస్మిక తనిఖీలు కూడా నిర్వహించలేదన్నారు. కడప డిప్యూటీ డీఈవో రాజగోపాల్ రెడ్డి, కడప ఎంఈఓ గంగిరెడ్డి, ప్రొద్దుటూరు ఎంఈఓ సావిత్రిలు అత్యంత అవినీతికి కార్పొరేట్ ప్రవేట్ మరియు ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్యాలకు తొత్తుగా మారారని ఇది తెలిసిన పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి శామ్యూల్ వారికి కొమ్ముకాస్తున్నారన్నారు. అదేవిధంగా ఇంటర్ ఆర్ఐఓ వెంకటసుబ్బయ్య బాధ్యతలు చేపట్టినప్పుడు నుండి అత్యంత అవినీతికి పాల్పడుతున్నారన్నారు అందుకు నిదర్శనమే, జిల్లాలో కార్పొరేట్ మరియు ప్రైవేటు జూనియర్ కళాశాలలు ఎంసెట్, ఐఐటి, జేఈఈ, మెయిన్స్, నీట్ పేర్లతో విద్యార్థులు వారి తల్లిదండ్రుల దగ్గర నుండి వేలాది రూపాయలు వసూలు చేస్తూ మరియు సొంతంగా ప్రైవేట్ వసతి గృహాల ఏర్పాటు విచ్చలవిడిగా దోపిడికి గురి చేస్తున్నారన్నారు. కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి జిల్లాలో ఉన్న గుర్తింపు లేని పాఠశాలలు జూనియర్ కళాశాలలు పేర్లు ప్రకటించే విధంగా విద్యాశాఖ మరియు ఇంటర్ బోర్డు అధికారులకు జారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా నాయకుడు మహేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్య కేంద్రంలో అడుగడుగున సమస్య





**- వసతులు లేక ఇబ్బందులు**
**- వేధిస్తున్న సిబ్బంది కొరత**
**- కృంగిపోయిన బండలు**
**- భూమి నుండి బయటికి చెదలు**
**- త్రాగునీరు సమస్య**
**- గదులు కరువు**
**-పారిశుధ్య లోపంతో దుర్గంధం**

హొళగుంద. పల్లె వెలుగు జులై 11 మండలంలోని గజ్జహళ్లి గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పలు సమస్యలు తిష్టవేశాయి. తరుచూ పారిశుధ్య సమస్యలు, నీటి ఊట వచ్చి బండలు క ృంగటం, భూమిలోనుండి చెదలు రావడం, చెదలు వచ్చి మందు బాక్సులను కొరికేయటం, సిబ్బంది కొరత, గదుల కొరత, త్రాగునీరు సమస్య,ఇరుకైన గదులు ఉండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దాదాపుగా ఈ ప్రభుత్వ ఆసుపత్రులో ఎనిమిది గ్రామాల ప్రజలు చికిత్స పొందుతుంటారు. చుట్టుపక్కల ఎక్కడ అందుబాటులో లేని ప్రభుత్వం ఆసుపత్రి. గర్భిణీలు, బాలింతలకు చికిత్సలు చేసేందుకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

**- కృంగిపోయిన బండలు** గత కొన్ని సంవత్సరాల క్రితం ఆసుపత్రి నిర్మించారు. ఈ ఆసుపత్రి అరకొరగా నాణ్యత లేని పనులు చేసి వెళ్లిపోయారు, ప్రస్తుతం బండలు క ృంగి ఆసుపత్రిలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, ఉన్న ఒకే వార్డులోని నాలుగు బెడ్లు ఉన్నాయి, అవార్డులో బండలన్నీ క ృంగిపోయి బెడ్ల కింద ఇటుకలు పేర్చి రోగులకు చికిత్స అందిస్తున్నారు.

**-పారిశుధ్య లోపంతో దుర్గంధం** ప్రధాన రహదారికి ప్రభుత్వ ఆసుపత్రి పక్కనే ఉండటంతో రోడ్లకు ఇరువైపులా దిబ్బలు, చెత్తాచెదారం వేస్తున్నారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లోనే మలవిసర్జన చేయడంతో దుర్గంధం వెదగలుగుతుంది.దీంతో రోగులు, ఆసుపత్రికి వచ్చే వారు దుర్వాసన భరించలేక పోతున్నారు. అపరిశుభ్రత, దుర్వాసనపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**- త్రాగునీరు సమస్య**

నీటి సరఫరా ట్యాంకు నుండి పాఠశాల సచివాలయాలకు ఆసుపత్రి భవనాలకు ఒకే పైపులైన్ రావడంతో ఆసుపత్రి వరకు ఆ నీరు అందడం లేదని ఆసుపత్రి ఆవ్లైన్ లో ఉన్న నీటి ట్యాంకు ఖాళీగా దర్శనము వస్తుంది దీంతో తాగునీరు రోగులకు అందడం లేదని రోగులు వాపోతున్నారు.

**- చెదల బెడద**

కుంగిన బండలనుండి చెదలు బయటికి వచ్చి మందులు నిలువ ఉంచిన అట్టా బాక్స్ ను కొరికేస్తున్నాయి. వాటి వల్ల మందులను దాచి పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆస్పత్రి సిబ్బంది అంటున్నారు.

# ఆ సంక్రమిత్ర వ్యాధుల క్వాలిటీ అసెస్మెంట్ సర్వే

## సోషల్ అండ్ ప్రివెంటివ్ మెడిసిన్ అధికారి. విజయ కుమారి:

శిరివెళ్ళ : పల్లె వెలుగు నంద్యాల జిల్లాలో–శిరివెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మెడికల్ కాలేజ్ సోషల్ ప్రివెంటివ్ మెడిసిన్ వారి ఆధ్వర్యంలో ఎన్సీడీ 3.0 క్వాలిటీ అసెస్మెంట్ సర్వేను నిర్వహించడం జరిగింది. ఈ సర్వేలో మెడికల్ కాలేజ్ విద్యార్థులు గ్రామంలోని ప్రతి ఒక్క ఇంటి దగ్గర అధిక రక్తపోటు మరియు మధుమేహం ఇతర సంబంధిత వ్యాధుల గురించి సర్వే చేసి క్వాలిటి అసెస్మెంట్ ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో ఎన్.సి.డి. జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ కాంతారావు నాయక్ మాట్లాడుచూ, ఎటువంటి లక్షణాలు లేకుండా, ఒక వ్యక్తి చాలా సంవత్సరాలు అధిక రక్తపోటుతో బాధపడవచ్చు.

లక్షణాలు లేకపోయినా, గుండె నాళాలకు ఎల్లప్పుడూ ప్రమాదం ఉంటుంది, ఇది తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. స్ట్రోక్ లేదా గుండెపోటు హైపర్టెన్షన్‌కు దారితీసే ప్రధాన కారకాల్లో ఒకటి. జీవనశైలి రుగ్మత, ప్రజలు నిద్ర, ఆహారం, వ్యాయామం, ఒత్తిడి మరియు పనితో సహా జీవితంలోని దాదాపు అన్ని అంశాలతో ఆందోళనలకు గురవుచున్నారు, అది చివరికి రక్తపోటుకు దారి తీస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో నాన్ కమ్యూనికబుల్ డిసీస్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎన్ కాంతారావు నాయక్ మరియు మెడికల్ కాలేజ్ సోషల్ ప్రివెంటివ్ మెడిసిన్ హెచ్ ఓ డి,విజయ్ కుమారి మేడం అసిస్టెంట్ ప్రొఫెసర్స్, డాక్టర్ జాహ్నవి– డాక్టర్ హేమలత మరియు లెక్చరర్స్ ఇన్ సోషల్ సైన్సస్, నంద్యాల మెడికల్ కాలేజ్ సిబ్బంది మరియు శిరివెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి ముకేశ్, సిహెచ్ఓ –రామ మోహన్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు



# సుపరిపాలన - తొలి అడుగు-కార్యక్రమం



శిరివెళ్ళ: పల్లె వెలుగు–(యర్రగుంట్ల)బీ మండల పరిధిలోని ఎర్రగుంట్ల మేజర్ పంచాయతీ గ్రామంలో గల బస్టాండు, మఠం భావి వీధులలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నీటి సంఘం అధ్యక్షులు కమతం లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ పుల్లారెడ్డి శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివ ృద్ధి సంక్షేమం పథకాలను వివరించారు రైతులు, విద్యార్థులు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్, పెన్షన్, తదితర అభివ ృద్ధి సంక్షేమ పథకాల ఏడాది కాలంలోనే ప్రజా రంజకంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలన ఏడాది పూర్తి చేసిన సందర్భంగా కరపత్రాలు పంపిణీ.

### ఒడ్డు లక్ష్మీదేవి తెలుగు రాష్ట్ర మహిళ ఆర్గనైజర్



గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం గడివేముల మండలం పెసరవాయి గ్రామంలో ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి గారి ఆదేశాల మేరకు నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యకమంలో టీడీపీ నాయకురాలు వడ్డు లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివ ృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు కరపత్రాలు అందజేసి, సూపర్ సిక్స్ పథకాలతో సహా ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి రాష్ట్రాన్ని మళ్లీ సంక్షేమ అభివ ృద్ధిపథంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ వారి ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం అభివ ృద్ధి బాటలో కొనసాగుతున్న సందర్భంగా కూటమి ప్రభుత్వం క ృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మన ప్రియతమ నాయకుడు చంద్రబాబు నాయుడు విరి ఆధ్వర్యంలో ప్రజలకు ఎంతో సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారులు ఆయనకు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలియజేస్తున్నారు అని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..

## గంజాయి అక్రమ రవాణా నిర్మూలనలో భాగంగా నంద్యాల రైల్వే స్టేషన్ నందు ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన అడిషనల్ ఎస్పి అడ్మిన్ .



పల్లె వెలుగు నంద్యాల. ఆంధ్రప్రదేశ్ డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ మరియు ఈగల్ టీం ఐజి అకే.రవిక ృష? ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ సూచనలతో నంద్యాల జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా నేడు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్. యుగంధర్ బాబు ఆధ్వర్యంలో నంద్యాల పట్టణ కేంద్రంలోని రైల్వే స్టేషన్ నందు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా 17330 విజయవాడ నుండి హుబ్లీ ప్యాసింజర్ రైల్ తో పాటు నంద్యాల రైల్వే స్టేషన్ లో వెయిటింగ్ హాల్, పార్సిల్ ఆఫీస్ , క్యాంటీన్లలో క్షుణ?ంగా తనిఖీలు నిర్వహించడం మరియు అనుమానం ఉన్న పలు రైలు బోగిలను తనిఖీలు చేశారు. నంద్యాల జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలములో భాగంగా గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్దాల నిర్మూలన మరియు అక్రమరవాణాకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది. డ్రగ్స్ మరియు మాదకద్రవ్యాల గురించిన సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు గాని , స్ధానిక పోలీసులకు లేదా డయల్ 112 కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అడిషనల్ ఎస్పీ అడ్మిన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ తో పాటు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సూర్యమౌళి , ఈగల్ టీం సిబ్బంది, స్పెషల్ టీం సబ్ ఇన్స్పెక్టర్లు గంగయ్య యాదవ్ , కుమారి , ఆర్ పి ఎప్ సిబ్బంది పాల్గొన్నారు.



## అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య..... ఎస్సై మహమ్మద్ రఫి.



రుద్రవరం. పల్లె వెలుగు : అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై మహమ్మద్ రఫి తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ముత్తలూరు గ్రామానికి చెందిన నంద్యాల భాస్కర్ రెడ్డి (48) తనకు ఉన్న 2 ఎకరాల పొలంతో పాటు మరో 19 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని పంటలు సాగు చేసేవాడు అన్నారు. పంట దిగుబడులు సరిగా రాకపోవడంతో పంట పెట్టుబడుల కోసం తీసుకువచ్చిన రుణం మొత్తం రూ1 9 లక్షల అప్పులు మిగిలాయన్నారు. ఈ అప్పులను తీర్చలేక ఈనెల 10వ తేదీన ఆలమూరు గ్రామ సమీపంలో ఉన్న దొడ్ల వాగు సమీపంలో క్రిమిసంహారకమందు తాగాడన్నారు. ఇది గమనించిన కొందరు గ్రామస్తులు అతన్ని చికిత్స నిమిత్తం కర్నూలు లోని కిమ్స్ ఆసుపత్రికి తరలించారు అన్నారు. అక్కడ కోలుకోలేక మ ృతి చెందాడన్నారు. మ ృతునికి కుమారుడు కుమార్తె ఉన్నారన్నారు. మ ృతుని భార్య సుభద్రమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

# శారదని కేతన్ బస్సులను సీజ్ చేయాలి

### డి.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. డి.ఎస్.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ధనాపురం ఉదయ్.



ఆదోని పల్లె వెలుగు జులై 11 ఆదోని పట్టణంలోఉన్నటువంటి శారదనికేతన్ ప్రైవేట్ పాఠశాల బస్సు సీజ్ చేయాలని డి.ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘంగా డిమాండ్ చేయగా, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పదివేల రూపాయలు ఫైన్ తో సరి పెట్టడం ఏంటి ఒకవేళ బస్సులో విద్యార్థులు ఉండి ప్రమాధవశాత్తు విద్యార్థులకు ఏమైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు.తక్షణమే శారదని కేతన్ బస్సుల పై విచారణ జరిపి బస్సు లో ఏమైనా లోపాలు ఉన్న డ్రైవర్ నిర్లక్షం ఉన్న సీజ్ చేయాలి. లేదా బస్సులను నిలిపివేయాలి. డ్రైవర్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తున్నాడు. కనీసం యూనిఫామ్ కూడా వేసుకోలేదు. ఇలా ఇష్టానుసారంగా బస్సులు నడుపుతున్న పాఠశాలలను విచారణ చేసి సీజ్ చేయాలి. ఒకవేళ అందులో విద్యార్థులు ఉంటే ఏమైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు. శారదానికేతన్ యాజమాన్యం లేదా ప్రభుత్వ అధికారుల తక్షణమే శారదనికేతన్ ప్రైవేట్ పాఠశాల పై బస్సులు పై విచారణ చేసి బస్సులు ను సీజ్ చేయాలి అని డి.ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘంగా డిమాండ్ చేస్తున్నాము తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు రఘు మండల కార్యదర్శి వినోద్ పాల్గొన్నారు.




# రైతులకు అందుబాటులో యూరియా

### ఎమ్మార్పీ ధరలు కన్నా అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవు. మండల వ్యవసాయ అధికారి సుధాకర్.

ఆదోని పల్లె వెలుగు జులై 11 ఈరోజు మార్కెట్ యార్డ్ ప్రాంగణం నందుగల కేడీసీఎంఎస్,ఆదోని నందు 1200 యూరియా బస్తాలు ఆదోని మండలం లో వివిధ గ్రామాల రైతులకు యూరియా బస్తాల పంపిణీ చేశాం. అదేవిధంగా క్రింది తెలిపిన రైతు సేవ కేంద్రంలో యూరియా అందుబాటులో ఉన్నది.బల్లెకల్లు రైతు సేవా కేంద్రంలో 300 బస్తాలు,సాంబగల్లు రైతు సేవా కేంద్రం 300 బస్తాలు,చిన్నపెండేకల్లు రైతు సేవా కేంద్రం 600 బస్తాలు,జాలిమంచి రైతు సేవా కేంద్రం 300 బస్తాలు సంతేకుళ్లూరు రైతు సేవా కేంద్ర లో600 బస్తాలు,డణాపురం రైతు సేవా కేంద్రంలో 600 బస్తాలు, బసాపురం రైతు సేవా కేంద్రంలో 600 బస్తాలు,అరేకల్ రైతు సేవా కేంద్రంలో 600 బస్తాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.రైతు సోదరులకు తెలియజేయడం ఏమనగా ప్రతి రైతు తమకు కేటాయించిన రైతు సేవా కేంద్రంలోనే యూరియా కొనుగోలు చేయవలెను.ఆధార్ కార్డు మరియు పట్టాదారు పాస్‌బుక్ తప్పనిసరిగా తీసుకురావలెను.అవసరమైన మేరకు మాత్రమే యూరియా తీసుకోవాలి.ప్రస్తుతం మండలంలో యూరియా సరిపడినన్ని బస్తాలు అందుబాటులో ఉన్నాయి. కనుక రైతు సోదరులు యూరియా కొరతపై ఎలాంటి ఆందోళన చెందనవసరం లేదు. మండల కేంద్రానికి రావాల్సిన అవసరం లేదు.ఇంతటితో కాకుండా, మండలంలోని ఎరువుల దుకాణాలలో కూడా యూరియా అందుబాటులో ఉంది. ఎవరైనా డీలర్లు యూరియాకు లింక్ చేసినా, లేదా %వీ్రా% కంటే ఎక్కువ ధరకు అనగా ఒక యూరియా బస్తాకు 266 రూపాయలు కంటే ఎక్కువ అమ్మినట్లయితే,క ృత్రిమ కొరత స ృష్టించిన అటువంటి వారిపై కట్టుదిట్టమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాము మండల వ్యవసాయ అధికారి సుధాకర్ తెలిపారు.



# కూటమి పాలన ఆదరణను ఓర్వలేకపోతున్నారు



## వైసీపీ విష ప్రచారాలు, కుట్రలను తిప్పికొడదాం

## 1999లో సీఎంగా చంద్రబాబు రాకపోయుంటే హైదరాబాద్ ఈ స్థాయి ఉండేదా

## ఏపీకి ఏడాదిలోనే 9.50 కోట్ల పెట్టుబడులు వచ్చాయి

## సొంత అమ్మ, చెల్లికి న్యాయం చేయని జగన్..

## ఐదు కోట్ల ప్రజలకు ఏం చేస్తారు

## ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఎప్పుడు ఎమ్మిగనూరు అభివృద్ధి గురించే ఆలోచన

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి టి.జి భరత్ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 11** కూటమి పాలనకు వస్తున్న ఆదరణను చూసి మాజీ సీఎం జగన్, వైసీపీ నేతలు ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, రాష్ట్ర ప్రజలు వైసీపీకి 11 సీట్లు ఇచ్చిన కూడా వారు మారడం లేదని రాష్ట్ర పరిశ్రమల, వాణిజ్యం శాఖ మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మిగనూరు పట్టణంలోని 33వ వార్డులో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సుపరిపాలనతో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మంత్రి టి.జితో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఇంటింటికి వెళ్లి ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు కరపత్రాలను అందించి వివరించారు. అలాగే ప్రజల నుండి వారు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి ఎప్పుడు ఎమ్మిగనూరు అభివృద్ధి గురించి ఆలోచిస్తూ ఉంటారని, టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటుకు ఎమ్మెల్యే ఎంతో పోరాటం చేసి సాధించుకున్నారని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం కంటే నేడు కూటమి ప్రభుత్వం వంద శాతం ప్రజలకు పనులు చేస్తున్నామని తెలిపారు. అధికారంలోకి వచ్చిన నెల నుండి వృద్ధులకు 4 వేల పెన్షన్, వికలాంగులకు 6 వేలు పెన్షన్ ఎన్ని కష్టాలు ఉన్నా ఒకటో తారీఖున అందిస్తున్న ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఎంతమంది పిల్లలు ఉన్నా అంతా మందికి తల్లికి వందనం నగదు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే సాధ్యం అవుతుందన్నారు. టాప్ మూడో స్థానంలో గుజరాత్ ఎప్పుడు ఉంటుందని దానికి కారణం అక్కడ ఒకే ప్రభుత్వం కొనసాగుతుందన్నారు. 1999లో సీఎంగా చంద్రబాబు నాయుడు ఒకవేళ రాకపోయుంటే హైదరాబాద్ ఆ స్థాయి ఉండేదా అని గుర్తు చేశారు. రింగ్ రోడ్డు, ఎయిర్ పోర్టు , హైటెక్ సిటీ వంటి ఎన్నో తీసుకొచ్చి నిర్మాణం చేశారన్నారు. ఆల్ ఇండియా ర్యాంకింగ్ సర్వే చేస్తే ఏపీ నాలుగో స్థానం ఏడాదిలోపే రావడం చంద్రబాబు పాలనకు నిదర్శనం అన్నారు. ఏడాదిలోనే 9.50 లక్షల కుట్లు పెట్టుబడులు వచ్చాయని, దీని ద్వారా 20 లక్షల ఉద్యోగాలు ఖచ్చితంగా నెరవేరుస్తామన్నారు. ఇవన్నీ ప్రజలకు మంచి కార్యక్రమాలు చేస్తుంటే వైసీపీ ఓర్వలేక విష ప్రచారాలు చేస్తుందని, ఆ ప్రచారాలను, కుట్రలను ప్రజలందరూ తిప్పి కొట్టాలని మంత్రి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రజలు వైసిపికి 11 సీట్లు ఇస్తే కూడా రాక్షసులుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. నెల్లూరు జిల్లాలో మహిళా ఎమ్మెల్యే అని చూడకుండా అక్కడి వైసీపీ మాజీ ఎమ్మెల్యే ఘోరంగా మాట్లాడడం చూస్తుంటే వాటన్నింటినీ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. సొంత అమ్మకు, చెల్లికి న్యాయం చేయని మాజీ సీఎం జగన్. రాష్ట్రంలో ఉన్న ఐదు కోట్ల ప్రజలకు ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు. 2029లో మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తుందని భ్రమలో ఉన్నారన్నారు. గత వైసిపి ఐదేళ్ల పాలనలో ప్రజలు చాలా నష్టపోయారన్నారు. కూటమి పాలనలోనే రాష్ట్ర అభివృద్ధితోపాటు, సంక్షేమం మరోపక్క రాజధాని నిర్మాణం కార్యక్రమాలు ఎన్నో చేసుకునే అవకాశం ఉందన్నారు. ప్రజలందరూ ఈ ప్రభుత్వానికి ఆశీర్వదించాలని ఆయన కోరారు.





## కూటమి సుపరిపాలన గురించి కరపత్రాలు పంపిణీ..



**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక** గడివేముల మండలంలో గ్రామంలో కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసిన సందరరేగా మండల నాయకులు దేశం సత్యనారాయణ రెడ్డి గారి తమ్ముడు నరేంద్ర నాథ్ రెడ్డి, మరియు కుమారుడు శివనాగిరెడ్డి గడివేముల మూల పెద్దమ్మ ఆలయ కమిటీ చైర్మన్ దేశం రమణారెడ్డి వీరి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏడిది పూర్తి చేసిన సందరరేగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. సుపరిపాలన గురించి మహిళలకు మరియు తల్లికి వందనం ఏడాదికి మూడు సిలిండర్లు అన్న క్యాంటీన్ ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయని కరపత్రాలు పంపిణీ కార్యక్రమంలో ప్రజలకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## మహానంది ఎస్సై కు సన్మానం.



**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో మౌలాలి స్వామి జియారత్ వేడుకలు సందరరేగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. శుక్రవారం మౌలాలి స్వామి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మహానంది పోలీస్ స్టేషన్ కు చేరుకొని, ఎస్సైని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## గుంప్రమాన్ దిన్నె గ్రామ అభివృద్ధే నా ధైర్యం,నా ధ్యేయం:

## కుందూరు మోహన్ రెడ్డి:.



**శిరివెళ్ళ : పల్లె వెలుగు–** గుంప్రమాన్ దీన్నే గ్రామం నా తల్లి లాంటి గ్రామం నుదుటన అభివృద్ధి తిలకం దిద్దడానికి వస్తున్నానాని గుంపుల మాన్ దీన్నే గ్రామం కుందూరు మోహన్ రెడ్డి తెలిపారు. మీ అందరికి ఒకే మాట ఇస్తున్నా నా ఊపిరి ఉన్నంతవరకు నా గ్రామ ప్రజలకు నాకు చేతనైన సహాయం చేస్తూనే ఉంటాను. ఎల్లప్పుడూ మీ ఆశీస్సులు మా కుటుంబం పై ఉండాలని గుంపుర మానుదిన్నె గ్రామ అభివృద్ధే నా ధ్యేయం మని నా ధైర్యం అని కుందూరు మోహన్ రెడ్డి అన్నారు.

## ఎమ్మిగనూరు పట్టణ వైయస్ఆర్ టి.యు.సి. కార్యవర్గ సభ్యులుగా,,, బోయ శ్రీనివాసులు కి నియామకం



**ఎమ్మిగనూరు, పల్లె వెలుగు జూలై 11** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగమైన వైయస్ఆర్ టి.యు.సి. ఎమ్మిగనూరు పట్టణ కార్యవర్గ సభ్యుడిగా బోయ శ్రీనివాసులు ని నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం అధికారిక ప్రకటనను విడుదల చేసింది. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగింది. ఈ బాధ్యత ఆయనకు ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక మార్గదర్శకత్వంలో, పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ సమన్వయంతో ఇవ్వబడింది. ఈ సందరరేగా బోయ శ్రీనివాసులు మాట్లాడుతూ "వైయస్సార్ టి.యు.సి. వేదికగా కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు, వారి హక్కుల కోసం గళమెత్తేందుకు నాకు అవకాశం కల్పించిన పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి, నియోజకవర్గ నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు. పార్టీ సిద్ధాంతాల పట్ల అంకితభావంతో పనిచేస్తాను" అని తెలియజేశారు.

## మంత్రివర్యులు టీజీ భారత్ కి పుష్ప గుచ్ఛం అందజేసిన సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

**మిగనూర్ పల్లె వెలుగు జూలై 11** ఎమ్మిగనూరు పర్యటనలో భాగంగా స్థానిక అతిథి గృహానికి విచ్చేసిన పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీ.జి. భరత్ కి ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పుష్పగుచరే అందజేసి మర్యాదపూర్వకంగా కలిసారు.



# దోమల నివారణకు ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలి

## ఇంటి చుట్టుపక్కల నీరు నిలువ చేయరాదు

## జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి



**భూపాలపల్లి జూలై 11 పల్లె వెలుగు ప్రతినిధి:** మున్సిపల్ పరిధిలోని 29వ వార్డు సుభాష్ కాలనీలో మెప్మా రిసోర్స్ పర్సన్ ఆధ్వర్యంలో శుక్రవారం డ్రై డే ఫ్రైడే లో కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (ఎల్బీ) సంఘ కార్యాలయం, స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఇంటి చుట్టు ప్రక్కల ఎటువంటి నీటి నిలువలు లేకుండా చూసుకోవాలని దోమల నివారణకు తగిన జాగ్రత్తలు పాటించాలని కాలనీవాసులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్ మెప్మా డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ బి రాజేశ్వరి కమ్యూనిటీ ఆర్గనైజర్ నిర్మల మెప్మా రిసోర్స్ పర్సన్స్ అందరూ పాల్గొనడం జరిగింది.

## కరుడుగట్టిన కాషాయవాది బండి సంజయ్ జన్మదిన వేడుకలు



**భూపాలపల్లి జూలై 11 పల్లె వెలుగు ప్రతినిధి:** హిందుత్వమే తన ఊపిరిగా భారతీయ జనతా పార్టీ సిద్ధాంతమే తన ధ్యేయంగా కార్పొరేటర్ స్థాయి నుంచి కేంద్ర మంత్రి వరకు ఎదిగిన కరుడుగట్టిన కాషాయవాది తెలంగాణ ముద్దుబిడ్డ బండి సంజయ్ జన్మదిన వేడుకలు చిట్యాల మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ నేతృత్వంలో ఘనంగా జరిగాయి. ఈ సందరరేగా బండి సంజయ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో భాజపా శ్రేణులు ఏర్పాటుచేసిన కేక్ ను వెంకటేష్ గౌడ్ కట్ చేసి మండల కేంద్రంలోని సివిల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందరరేగా వెంకటేష్ గౌడ్ మాట్లాడారు. రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి బండి సంజయ్ చేస్తున్న కృషి ఎనలేనిదని, కేంద్ర మంత్రిగా తెలంగాణకు నిధులను తీసుకువచ్చి..తెలంగాణ ప్రాంతాన్ని అభివృద్ధి దిశలో ముందుకు తీసుకు వెళుతున్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మైదానం శ్రీకాంత్ బిజెపి సీనియర్ నాయకులు చెక్క నరసయ్య,మండల మొగిలి,గుండ సురేష్, సాదసద ఆనందం,వల్లాల ప్రవీణ్,కళ్ళచర్ల కిషోర్,చింతల రాజేందర్,రమేష్,చిలుముల చేరాలు,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**భూపాలపల్లి జూలై 11 పల్లె వెలుగు ప్రతినిధి:** భూపాలపల్లి పట్టణ పరిధిలోని 33/11కెవి సబ్ స్టేషన్ లో మరమ్మతులు చేయనున్నట్లు ఏఈ విశ్వాస్ రెడ్డి తెలిపారు. దీంతో భూపాలపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని ప్రాంతంలో ఉదయం 8:00 గంటల నుండి9:30 గంటల వరకు,జంగేడు సబ్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో 9:30 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## నూతన పోలీస్ స్టేషన్ కు తాత్కాలిక భవనం ఎమ్మెల్యే జిఎస్ఆర్



**భూపాలపల్లి జూలై 11 పల్లె వెలుగు ప్రతినిధి:**కొత్తపల్లి గోరి మండలం కేంద్రంలో నూతనగా పోలీస్ స్టేషన్ కు అవసరమైన తాత్కాలిక భవనమును ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు. అదేవిధగా ఈ నెల చివరికల్లా నూతన పోలీస్ స్టేషన్ భవనము శంకుస్థాపన కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి లేదా వరంగల్ జిల్లా ఇంచార్జీ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వస్తారని ఎమ్మెల్యే జీఎస్సార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి సంపత్ రావు,చిట్యాల సీఐ మల్లేష్,రేగొండ ఎస్ఐ సందీప్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలపై ఫిర్యాదుల స్వీకరణకు ఎంఆర్సీ సెల్ ఏర్పాటు



**జూలై :11. పల్లె వెలుగు దినపత్రిక** కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలపై ఫిర్యాదుల స్వీకరణకు మండల కేంద్రంలోని మండల రిసోర్స్ సెంటర్ (ఎంఆర్సీ)లో ఒక ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేశారు. అనుమతి లేని తరగతులు, తరగతి పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్స్ , టై , బాడ్జిలు, ఫిట్నెస్ లేని బస్సులు, లైసెన్స్ లేని డ్రైవర్లు, విచ్చలవిడిగా ఫీజుల వసూలు, కట్టనివారికి పనిష్మెంట్లు, పాఠశాల సమయాల్లో నిర్మాణపు పనులు, ఇతరత్రా అంశాలపై ఈ ఫిర్యాదులందుతున్నాయని, వీటిని అన్నింటినీ దృష్టిలో పెట్టుకుని మండలంలోని ఎంఆర్సీ కేంద్రంలో ఒక ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ తెలిపారు. ఎటువంటి ఫిర్యాదులున్నా విద్యార్థుల తల్లిదండ్రులు లిఖిత పూర్వకంగా గ్రీవెన్స్ సెల్లో ఫిర్యాదు చేసి, రసీదు పొందగలరని తెలిపారు. వివరాల కోసం గ్రీవెన్స్ సెల్ ఇంచార్జీ సాయి కిరణ్ 8247735756 ఫోన్ నెంబర్లో సంప్రదించవచ్చని తెలియజేశారు.

# సిపిఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి..

### సిపిఐ 5వ జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ జిల్లా కార్యదర్శి కొరిమిరాజ్ కుమార్

**భూపాలపల్లి జూలై 11 పల్లె వెలుగు ప్రతినిధి:** ఈ నెల 13,14 న నిర్వహించే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 5వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రావి నారాయణరెడ్డి భవన్ లో సిపిఐ నాయకులతో కలిసి మహాసభల గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ.. ఈ మహాసభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు 150 మంది డెలిగేట్స్ తో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా మహాసభలను ఈ నెల జులై 13, 14 న రేగొండ ఎస్ ఎల్ ఎన్ గార్డెన్ లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహాసభలో జిల్లా సమగ్ర అభివృద్ధికై చర్చించి భవిష్యత్ కార్యక్రమం రూపొందించుకోవడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా భూపాలపల్లికి బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయాలని, జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం జిల్లా సమగ్ర అభివృద్ధిని ప్రతిబింబించే విధంగా మహాసభలలో చర్చించడం జరుగుతుందన్నారు. అభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయించాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన పెద్ద ఎత్తున చర్చ జరిపి తీర్మానాలు ప్రవేశపెట్టి ఆందోళన పోరాటాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. జిల్లా మహాసభలను ప్రజలు, మేధావులు, కార్మికులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని



రాజ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు మాతాంగి రామచందర్, గురుజేపల్లి సుధాకర్ రెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొరిమి సుగుణ, క్యాతరాజ్ సతీష్, నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, గోలి లావణ్య, పెద్దమాముల సంధ్య, పొన్నగంటి లావణ్య, రమేష్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## దేశ సమతుల్య అభివృద్ధి కోసం జనాభా నియంత్రణ అత్యంత కీలకం అదనపు కలెక్టర్ విజయలక్ష్మి





దేశ సమతుల్య అభివృద్ధి కోసం జనాభా నియంత్రణ అత్యంత కీలకమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మీ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయపు సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రపంచ జనాభా దినోత్సవం కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ గమనించాల్సిన అవసరం ఉందని, దేశ సమతుల్య అభివృద్ధి కోసం జనాభా నియంత్రణ అత్యంత కీలకమని పేర్కొన్నారు. జనాభా పెరుగుదల వల్ల జరిగే దుష్ప్రభావాలు గురించి ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు బప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహిస్తు అనేక సమావేశాలు, ర్యాలీలు,ప్రజలతో ,విద్యార్థులతో నిర్వహిస్తుందని ఈ సంవత్సరం "థీమ్ శరీరం మరియు మనసు సిద్ధంగా ఉన్నప్పుడే తల్లి కావడానికి సరియైన సమయం" అనే నినాదం తో దేశంలో జరుగుతున్న శిశు మరణాలు, స్త్రీ అక్షరాస్యత లోపాలు గురించి,స్త్రీలలో వచ్చే జబ్బుల గురించి వివరిస్తూ ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు ఈనెల 18 వరకు నిర్వహించడం జరుగుతుంది అని ఆమె తెలిపారు. అనంతర జిల్లాలో కుటుంబ నియంత్రణ పై అవగాహన కార్యక్రమలు నిర్వహించిన వైద్యులకు , ఒక్క బిడ్డ కలిగిన ఐయుసిడి వినియోగిస్తున్న మహిళకు అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ పిఓ ఎంహెచ్ఎన్ డాక్టర్ శ్రీదేవి, పి ఓ లు డాక్టర్ సందీప్,ఎం ఓ డాక్టర్ రోహిణి డిఈఎంఓ శ్రీదేవి,డిపిహెచ్ఎన్ఓ సౌరిల్లమ్మ, సిహెచ్ఓ లు, సూపర్వైజర్లు లు, ఏఎన్ఎం లు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశాలు పాల్గొన్నారు.



# విద్యార్థులకు చదువుతోపాటు నాణ్యమైన భోజనం అందించాలి





### సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల తనిఖీ: జిల్లా కలెక్టర్

**భూపాలపల్లి జూలై 11 పల్లె వెలుగు ప్రతినిధి:** విద్యార్థులకు చదువుతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం కాటారం మండలం, దామెరకుంట లోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, గంగారం మోడల్ పాఠశాలలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. దామెరకుంట గ్రామంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల తనిఖీ సందర్భంగా పాఠశాలలో పరిశుభ్రత కరువైందని గుర్తించి కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. డైనింగ్ హాల్ పరిశీలించి వంట కోసం తతెచ్చిన కూరగాయలు పరిశుభ్రంగా లేకపోవడం,వంటగదిలో ఈగలు ఉండడం,వంటగది పరిసరాలు ఆపరిశుభ్రంగా ఉండటంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని, ఆహార తయారీ ప్రదేశాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యానికి హాని కలగకూడదని, పాఠశాలలో పరిశుభ్రత, పారిశుద్య ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. తాను. మళ్ళీ తనిఖీకి వస్తానని మార్పు రాకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరిశుభ్రత పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వంట గది, డైనింగ్ హాల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాని హెచ్చరించారు. వానాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు అనారోగ్య బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్య పరీక్షలు నిర్వహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు. అనంతరం పాఠశాలలోని తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్ , స్టోర్ రూమ్, డార్మెటరీలను పరిశీలించి విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలపై నివేదిక ఇవ్వాలని స్పష్టం చేశారు. పాఠశాలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. కొన్ని చోట్ల భవనం పెచ్చులు ఊడుతున్నాయని విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఉండడంతో తరగతి గదులు సరిపోవడం లేదని ఉపాధ్యాయులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా పాఠశాల వెనకాల నిరుపయోగంగా ఉన్న జూనియర్ కళాశాల భవనాన్నీ పరిశీలించి మరమ్మతులు చేసి అందుబాటులోకి తేవాలని టి.ఎస్ ఈడబ్ల్యూఐడిసి ఈ.ఈ కి తక్షణమే ఫోన్ చేసి ఆదేశించారు. అనంతరం గంగారంలోని తెలంగాణ మాడల్ పాఠశాలను సందర్శించి పాఠశాలలో జరుగుతున్న మరమ్మతు పనులను పరిశీలించారు. పాఠశాల వెనుకాల గల హాస్టల్ భవనాన్ని పరిశీలించి త్వరిత గతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాల భవనం ముందు కొంత మేర మిగిలిన సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, పాఠశాల విద్యార్థుల కోసం వంట గది నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని ప్రధానోపాధ్యాయులు కోరగా నిధులు మంజూరు చేస్తామని హాస్టల్ భవనం లో గీజర్లతో పాటు కావలసిన మౌలిక వసతుల కల్పనకు నివేదికలు అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో బాబు తదితరులు పాల్గొన్నారు.





### తహసిల్దార్ కార్యాలయం ఆకస్మిక తనికి :జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి జూలై 11 పల్లె వెలుగు ప్రతినిధి:** శుక్రవారం కాటారం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని ఫైళ్ళను పరిశీలించారు. మండలంలో జరుగుతున్న చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు భూ సేకరణ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూ భారతి లో వచ్చిన దరఖాస్తుల వివరాలు అడిగి తెలుసుకుని ఎంత మందికి నోటీసులు జారీ చేశారని ప్రశ్నించారు. మొత్తం మండలంలో 5,610 భూభారతి దరఖాస్తులు వచ్చాయని అందులో 412 మంది దరఖాస్తు దారులకు నోటీసులు జారీ చేసినట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపగా,భూ భారతి లో వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఆగస్ట్ 15 వ తేదీ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు,డిటి రామ్మోహన్, ఆర్.ఐ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# వలీబాబా ని పరామర్శించిన మాజీ లోక్ సభ సభ్యురాలు మైబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ కవిత.



**ములుగు జిల్లా ప్రతినిధి జులై 11 (పల్లె వెలుగు న్యూస్)** ఏటురూ నాగారం మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎండి వలీ బాబా గారి తండ్రి జమాల్ ఖాన్ మరణించారు. ఈరోజు వలి బాబా ని ఆయన నివాసంలో ములుగు జిల్లా ఏటూరు నాగారంలో మాలోత్ కవిత. వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది అనంతరం మలిదశ ఉద్యమ నాయకులు డాక్టర్ విద్యసాగర్ ని కలిసి యోగ క్షేమాలు తెలుసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ , సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎండి ఖాజా పాషా, తాడూరి రఘు, సప్పిడి రామ్ నరసయ్య, గండేపల్లి నర్సయ్య,కుమ్మరి చంద్రబాబు, జాడి బోజారావు, బాస పుల్లయ్య, ఎస్.కె ఖలీల్, వావిలాల పోశయ్య, వావిలాల ముత్తయ్య, తాళ్ల పెల్లి మోహన్, మంద పెల్లి చంద్రం, ఎర్రళ్ల సారయ్య, నాగ సాగర్,దడిగల లక్ష్మణ్, కటుకూరి రాఖీ, వావిలాల కొమురయ్య, బట్టు కొమురయ్య, బట్టు రమేష్, తదితరులు పాల్గొనడం జరిగింది...



### హైదరాబాద్ కేంద్రంగా 200 అమెరికన్ కంపెనీలు పని చేస్తున్నాయి.. రేవంత్ రెడ్డి

మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు అమెరికన్ల మద్దతు కావాలన్న సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ కేంద్రంగా 200 అమెరికా కంపెనీలు పనిచేస్తున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని హోటల్ తాజ్‌కృష?లో నిర్వహించిన అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, అమెరికాకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రపంచం పూర్తిగా మారిందని అన్నారు. అమెరికా - తెలంగాణ మధ్య వాణిజ్య బంధాల మెరుగుదలకు ప్రయత్నిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. 2047 నాటికి రాష్ట్రాన్ని మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు అమెరికన్ల మద్దతు కావాలని రేవంత్ కోరారు. అమెరికాలో తెలుగు ప్రజలకు స్నేహపూర్వక బంధం ఎంతో బలమైనదని ఆయన అన్నారు.

# ఖాకీ యూనీఫాం ఇచ్చింది దుద్దిళ్ల కుటుంబం కాదని గ్రహించాలే.





**- పోలీసులను వాడుకోవడం మంథని ఎమ్మెల్యేకు అలవాటే**

**- ప్రేమ వ్యవహారంలో పూదరిని అరెస్టు చేయడం అప్రజాస్వామికం**

**- న్యాయబద్ధంగా లేవని కోర్టు తిరస్కరించినా మార్పు వస్తలేదు**

**- సమాజాన్ని మోసం చేసిన మంథని ఎమ్మెల్యేపై కేసు పెట్టండి**

**- పోలీస్‌స్టేషన్‌లకు కాంగ్రెస్ ఆఫీస్ బోర్డు పెట్టేలా చేసుకోవద్దు**

**- ఊకదంపుడు కేసులు...బెదిరింపులకు భయపడేది లేదు**

**- పోలీసులపై మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఫైర్**

**భూపాలపల్లి జూలై 11 పల్లె వెలుగు ప్రతినిధి:** పోలీసులకు ఖాకీ యూనిఫాం ఇచ్చింది దుద్దిళ్ల కుటుంబం కాదనే విషయాన్ని నియోజకవర్గంలోని పోలీసులు గ్రహించాలని, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగం ప్రకారమే ఉద్యోగాలు వచ్చాయని గుర్తించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. రామగిరి మండలానికి చెందిన మాజీ మార్కెట్ కమిటి చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పూదరి సత్యనారాయణగౌడ్‌ను గురువారం రాత్రి అరెస్ట్ చేసి శుక్రవారం మంథని కోర్టులో హాజరుపర్చారు. కోర్టు నుంచి బెయిల్‌పై బయటకు వచ్చిన పూదరితో కలిసి ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో బీసీ నినాదం ఎత్తుకున్న తమపై అణిచివేయాలనే ఆలోచనతో మంథని ఎమ్మెల్యే చాలా తెలివిగా ఇక్కడ బీసీ, ఎస్సీ అధికారులను పెట్టించి తమపై అక్రమ కేసులు బనాయించాలని చూస్తున్నారని అన్నారు. కులాల మధ్య చిచ్చుపెట్టి మంట కాగుతున్నారని, పోలీసులను వాడుకోవడం మంథని ఎమ్మెల్యే అలవాటేనని ఆయన విమర్శించారు. ఇప్పటికే ఇక్కడి పరిస్థితులపై పోలీసులకు వివరించడం జరిగిందని, పరిస్థితులను అర్థం చేసుకోవాలని చెప్పినా పోలీసుల్లో మార్పు రావడం లేదన్నారు. మంథని సీఐ, రామగిరి ఎస్ఐతో పాటు పెద్దపల్లి ఎస్ఐ అత్యుత్సాహం ప్రదర్శించారని ఆయన మండిపడ్డారు. ఓ ప్రేమ వ్యవహారంలో పూదరి సత్యనారాయణను అరెస్ట్ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న అమ్మాయిని పెద్దపల్లిలో తల్లిదండ్రులకు అప్పగించారని, అయితే తాలిబొట్టు తీసేసి ఇబ్బందిపెడితే మళ్లీ రామగిరికి వచ్చిందన్నారు. ఈ క్రమంలో గ్రామ పెద్దలుగా అక్కడకు వెళ్లిన పూదరిపై కేసు నమోదు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఓ వైపు ప్రభుత్వాలు కులాంతర వివాహాలను ప్రోత్సహించాలని పదేపదే చెప్తుంటే ఇక్కడ మాత్రం పోలీసులు కులాంతర వివాహాలను అడ్డుకుని కులాలను మాత్రమే ప్రోత్సహిస్తున్నారని, అలాంటి పెద్దపల్లి, రామగిరి ఎస్ఐలపై చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో పెద్దపల్లి ఎస్ఐని మఫ్టిలో రామగిరికి ఎలా పంపించారో ఏసీపీ సమాధానం చెప్పాలన్నారు. ఒక్క రామగుండం కమీషనర్ తప్ప మిగతా పోలీసులంతా మెజిస్ట్రేట్‌ను ఒప్పించే ప్రయత్నాలు చేశారని, కానీ పూదరిపై కేసు న్యాయబద్ధంగా లేదంటూ తిరస్కరించారని అన్నారు. నియోజకవర్గంలో అక్రమ కేసులు పెట్టిన జక్కు శ్రావన్, జువ్వాజి తిరుపతి, నేడు పూదరి సత్యనారాయగౌడ్‌ల విషయంలో కోర్టు తీర్పును చూసి పోలీసులు అవమానపడాలన్నారు. సమాజంలో న్యాయ వ్యవస్థల ద్వారా ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది కనుకనే ఈ కేసులను తిరస్కరించారని ఆయన అన్నారు. నియోజకవర్గంలో అనాదిగా మంథని ఎమ్మెల్యే కుటుంబం పోలీసులను వాడుకోవడం, పోలీసులపై తాము కొట్లాడటం ఇదేమి కొత్తది కాదని, ఇది అలవాటుగానే మారిందన్నారు. తాను ఒంటిరిగా ముందడుగు వేసినా ఈనాడు నియోజకవర్గంలో 72వేల మంది తనవెంట ఉన్నారనే విషయాన్ని పోలీసులు గమనించాలని, 35ఏండ్ల రాజకీయ జీవితంలో తాను మంథని ఎమ్మెల్యేకు ఓనమాలు నేర్పించిన విషయాన్ని గుర్తించాలన్నారు. ఇప్పటికే పూదరిపై 15కేసులు పెట్టారని, ఇంకా 50కేసులు పెట్టినా భయపడేది లేదని, ఊకదంపుడు కేసులకు వెనుకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. ఇప్పటికే పోలీస్‌స్టేషన్‌లకు కాంగ్రెస్ కార్యాలయ బోర్డులు పెడుతామని హెచ్చరించామని, డిసెంబర్‌లోగా మార్పు రాకపోతే బోర్డులు పెట్టక తప్పదన్నారు. కేవలం తమ సామాజిక వర్గాలకు చెందిన వాళ్లు ఉన్నారనే ఆలోచనతోనే ఆలస్యం చేస్తున్నామని, తమ సామాజిక వర్గంలో ఉద్యోగం రావాలంటే ఎన్నో కష్టాలు పడాల్సి వస్తుందనే ఆలోచన చేస్తున్నామని, తమ వర్గాలకు రాజకీయ, ఆర్థిక సామాజిక చైతన్యం వచ్చే వరకు పోరాటం చేస్తామన్నారు. మంథని పోలీసులకు చిత్తశుద్ధి ఉంటే ఆరు గ్యారెంటీలు, 420హామీలు ఇచ్చి ఒక్కటి అమలు చేయకుండా ఈ సమాజాన్ని మోసం చేసిన మానీఫెస్టో కమిటి చైర్మన్ మంథని ఎమ్మెల్యేను అరెస్ట్ చేయాలని అన్నారు. అంతేకాకుండా రామగిరి మండలంలో గంజాయికి అలవాటు పడి బాల్యం చెడిపోతుందని, మంథని ఎమ్మెల్యే తీసుకువచ్చిన జేఎన్‌టీయూ వల్ల యువత డ్రగ్స్‌కు అలవాటుపడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని, అనేక వీడియోలు వైరల్ అవుతున్నాయని అన్నారు. అలాంటి వాటిని కట్టడి చేసేందుకు చర్యలు తీసుకోవాలనే కానీ ఊకదంపుడు కేసులు పెడుతూ భయాందోళనలకు గురి చేస్తామంటే సహించేదిలేదని ఆయన స్పష్టం చేశారు. చట్టం పోలీసులకు ఉద్యోగాలు ఇచ్చింది తమను కంట్రోల్ చేసి అక్రమ కేసులు పెట్టడానికి కాదనే విషయాన్ని ఈ ప్రాంత పోలీసులు గమనించాలని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్న సహకారంతో మృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం:



**పల్లె వెలుగు:** ఈరోజు కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన కల్వకుర్తి మండలంలోని గుందూరు గ్రామానికి కృష?య్య గారు అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది.

ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు గారి ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు %ౖ% మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్న గారు మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు గారు,పోతరపల్లి కృష?య్య, మెంట బీరప్ప, తుప్పల రాములు,మెంట వెంకటయ్య, మెంట మల్లేష్,శ్రీనివాసులు,నాగేంద్రం, మొకురాల పరుషరాములు,బాలస్వామి, జంగయ్య, సాయిలు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి భవనానికి నిధులు మంజూరు చేయాలని మంత్రికి వినతి



**పల్లె వెలుగు దినపత్రిక:** వెల్దండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పక్కా భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు వెల్దండ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్ వినతిపత్రం అందజేశారు.. శుక్రవారం వెల్దండలో జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి ఆయన కలిసి వెల్దండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పాత భవనంలో కొత్తగా నిర్మించిన ఆసుపత్రి భవనం నిధులు లేక అసంపూర్తి దశలో నిలిచిపోయిందని... నిర్మాణ పూర్తికి అవసరమగు 55 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయాలని ఆయన విన్నవించారు.. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్టు, త్వరలో నిధులు మంజూరు చేస్తానని హామీలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు.. మంత్రితోపాటు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారు కూడా ఉన్నారు..

# అవినీతి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య పిలుపు**

**హుజురాబాద్, జమ్మికుంట, సైదాపూర్ మండల కమిటీల నియామకం**

**హుజురాబాద్ జూలై 11 పల్లె వెలుగు ప్రతినిధి:** దేశంలో ప్రతి పౌరుడు తమ హక్కులను బాధ్యతలు తెలుసుకొని అవినీతి రహిత సమాజం కోసం కృషి చేయాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడి ప్రణయ్ అధ్యక్షతన హుజురాబాద్ పట్టణంలో హుజురాబాద్, జమ్మికుంట, సైదాపూర్ మండల కమిటీల నియామక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు న్యాయవాది సుంకనపల్లి రాము, రాష్ట్ర కమిటీ సభ్యులు గుర్రాల సదన్న, రావుల రాజేశం, పాక శ్రీనివాస్ యాదవ్, పరకాల సమ్మయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షురాలు పులుగు లతారెడ్డి తదితరులు హాజరైన ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మాట్లాడుతూ రోజురోజుకు అవినీతి రాజ్యమేలుతుందని, దేశ సంపద, ప్రజాధనం అవినీతి అక్రమార్కుల చేతిలో దుర్వినియోగం అవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బలమైన ప్రజా పోరాటాల ద్వారానే దేశాన్ని అవినీతిపరుల నుండి కాపాడుకోగలమని ఆయన అన్నారు. అవినీతి అక్రమార్కులను సమాజంలో దోషులుగా చూపించే కార్యచరణను జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రూపొందించిందని ఆయన పేర్కొన్నారు. అవినీతి రహిత సమాజం కోసం తమ సంస్థ చేస్తున్న కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. రాష్ట్ర కమిటీ సభ్యులు రావుల రాజేశం, పాక శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ మానవ హక్కుల ఉల్లంఘనపై స్పందించడమే కాకుండా మంచిని పెంచడం మానవత్వాన్ని పంచడం వంటి కార్యక్రమాలతో పాటు భారత రాజ్యాంగ చట్టాలను అనుసరించి పెన్ను పేపర్ ను ఉపయోగించి దేశంలో మార్పు, చైతన్యం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. ఈ ప్రయత్నంలో 14 రాష్ట్ర కమిటీలు మన రాష్ట్రంలో 33 జిల్లా కమిటీల నిర్మాణం పూర్తి చేశామని వారు తెలిపారు. అనంతరం జిల్లాలోని పలు మండల కమిటీల ప్రతినిధులకు నియమక పత్రాలు అందించారు.హుజురాబాద్ మండల కమిటీ అధ్యక్షురాలుగా: తాళ్లపెల్లి దేవేంద్ర ప్రధాన కార్యదర్శిగా: సబ్బని మాధవి ఉపాధ్యక్షులుగా: జంపాల సువర?, ఆకునూరి గణేష్ అధికార ప్రతినిధిగా: కొడిమ్యాల పవన్ కుమార్ హుజురాబాద్ పట్టణ అధ్యక్షురాలుగా: మల్లెల సరిత జమ్మికుంట మండల కమిటీ అధ్యక్షురాలుగా: ఇటికాల స్వరూప ప్రధాన కార్యదర్శిగా: ఆరె వసంత జమ్మికుంట పట్టణ కమిటీఅధ్యక్షురాలుగా: మధిరే హేమలత ప్రధాన కార్యదర్శిగా: గూడెపు లలిత ఉపాధ్యక్షురాలుగా: మౌనికసైదాపూర్ మండల కమిటీ అధ్యక్షురాలుగా: మూల భూలక్ష్మిఉపాధ్యక్షులుగా: తలారి రాము ప్రధాన కార్యదర్శిగా: జంగ కవిత తదితరులకు నియామక పత్రాలు అందించి సంస్థ విధివిధానాలకు అనుగుణంగా కృషి చేయాలని పేద ప్రజల పక్షాన నిలబడాలని సూచించారు.



## అంత్యక్రియల సమయంలో బయటపడ్డ నిజం




**గ్రేటర్ వరంగల్ టౌన్ ( నంది పత్రిక ) జూలై 11 :** తీవ్రగాయాల పాలై ఓ వ్యక్తి ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. అతడి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. బంధువులు, స్నేహితులు అంతా సదరు వ్యక్తి మృతదేహం చుట్టూ చేరి కన్నీరుమున్నీరయ్యారు. ఈక్రమంలో అంత్యక్రియలకు ఏర్పాట్లు చేశారు. మృతదేహాన్ని శ్మశానానికి తరలించి దహన సంస్కారాలు చేయడానికి సిద్ధమయ్యారు. ఇక చివరిసారిగా మృతుని ముఖం చూడాలని బంధువులు భావించారు. శవానికి చుట్టిన వస్త్రాన్ని తొలగించి చూడగా అందరూ అవాక్కయ్యారు. ఆ శవం తమ వ్యక్తికి కాదని గుర్తించడంతో అక్కడ కలకలం రేపింది. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన కుమారస్వామి అనే వ్యక్తి తొర్రూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో అతడిని ఎంజీఎంకు తరలించి చికిత్స అందించారు. మూడు రోజుల పాటు చికిత్స పొందిన కుమారస్వామి శుక్రవారం ఉదయం మృతిచెందాడు. దీంతో ఎంజీఎం మార్చురీ (%వీశీతీబుతీఎ%) లో పోస్టుమర్టం నిర్వహించి డెడ్ బాడీని కుటుంబసభ్యులకు అప్పగించారు. శవాన్ని తీసుకుని ఇంటికి వెళ్లిన వారు దహన సంస్కారాలు నిర్వహంచే సమయంలో అది కుమారస్వామిది కాదని గుర్తించారు. దీంతో హుటాహుటినా మళ్లీ ఎంజీఎంకు చేరుకుని మార్చురీ సిబ్బందిపై ఫైర్ వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.

# ఘనంగా జర్పుల రాధాకృష్ణ ఐదవ వర్ధంతి వేడుకలు

**వర్ధంతి సందరరేగా 137 మృతుల కుటుంబాలకు 5000 రూపాయల చొప్పున 6,85000 వేలు ఆర్థిక సాయం**

**మైనార్టీ విద్యార్థి చదువు కోసం 2,75,000 ఆర్థిక సాయం**

**ఆలయ నిర్మాణాలకు 76000 రూపాయల విరాళం**



**పల్లె వెలుగు:** కడ్తాల్ మండల కేంద్రంలో జర్పుల రాధాకృష? ఐదవ వర్ధంతిని వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాధాకృష? వర్ధంతి సందరరేగా ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. ట్రస్ట్ వ్యవస్థాపకుడు జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ %--%తన కుమారుడిని "ట్రస్ట్ సేవల రూపంలో ప్రజల గుండెల్లో చూసుకుంటున్నానని తెలిపారు. ప్రత్యేకంగా బడుగు, బలహీన వర్గాల కోసం ట్రస్ట్ నిబద్ధతతో పనిచేస్తోందని తెలిపారు. ప్రజల మోహాల్లో ఆనందాన్ని చూస్తే తన కొడుకు బతికే ఉన్నాడని అనిపిస్తుందని తెలిపారు. తన కుమారుని పేరు మీద అనేకమంది బడుగు బలహీన వర్గాలకు సహాయం చేస్తుంటే ఇది తనకు గర్వకారణం," అని పేర్కొన్నారు. తన కుమారుడి ఐదో వర్ధంతి సందరరేగా ఈ ఒక్క రోజే కర్తాల్ మండల కేంద్రంలో ఇటీవల మరణించిన 137 మృతుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 5000 రూపాయలు చొప్పున 6 లక్షల 85000 ఆర్థిక సాయం అందించారు. ట్రస్ట్ పేద మైనారిటీ విద్యార్థుల విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన పాషా హసీనా దంపతుల కుమారుడి చదువుల కోసం రూ.2,75,000 ఖర్చుతో పదో తరగతి వరకు విద్యను ట్రస్టు ద్వారా ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఇటీవల ఆలయ అభివృద్ధికి దృష్టి సారించిన ట్రస్ట్, గానుగమర్ల తండ గ్రామపంచాయతీ పరిధిలోని కానుగుబాయి తండాలో తుల్జా భవాని ఆలయ నిర్మాణానికి రూ.51,000 విరాళంగా అందించగా, ముదివెన్, రానుంతల గ్రామాల్లో పెద్దమ్మ, తుల్జా భవాని ఆలయానికి చెరో రూ.25,000 25 వేల చొప్పున 50,000 వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. ప్రజల సంక్షేమం కోసం పని చేస్తున్న ఈ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయమని మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, అంజయ్య యాదవ్ లు అభిప్రాయపడ్డారు. మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అంజయ్య యాదవ్ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈటా గణేష్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ గోవర్ధన్ మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి విజయ్ కుమార్ జెడ్పీటిసి విజిత రెడ్డి అనురాధ ప త్య సర్పంచులు యాదయ్య నరసింహ రవీందర్ రెడ్డి పూజ దేవా సులోచన సాయిలు మాజీ ఎంపిటిసిలు ప్రియా రమేష్ రంగయ్య యాదయ్య లాలయ్య గోపాల్ నాయక్ డైరెక్టర్ సేవియా నాయక్ మాజీ డైరెక్టర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త



తెలంగాణలోని రేవంత్ సర్కార్ మహిళా స్వయం సహాయక సంఘాలకు శుభవార్త అందించింది. రూ.344 కోట్ల వడ్డీ లేని రుణాలను విడుదల చేస్తూ ప్రభుత్వం నిర?యం తీసుకుంది. ఈ మేరకు సెర్ప్‌కు రాష్ట్ర ఆర్థిక శాఖ నిధులు మంజూరు చేసింది.మొత్తం రూ.344 కోట్లలో రూ.300 కోట్లు గ్రామీణ మహిళా సంఘాలకు కేటాయించగా, రూ.44 కోట్లు పట్టణ మహిళా సంఘాలకు కేటాయించారు. ఈ రోజు (శనివారం) నుంచి 18వ తేదీ వరకు మహిళా సంఘాల ఖాతాల్లో వడ్డీలు జమ చేయనున్నారు.ఈ క్రమంలో భాగంగా అన్ని నియోజకవర్గాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు చెక్కుల పంపిణీ చేయనున్నారు. అదే విధంగా ప్రమాద బీమా, లోన్ బీమా చెక్కులను సైతం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో వడ్డీ లేని రుణాలు గత బీఆర్ఎస్ హయాంలో నిలిచిపోయిన విషయం తెలిసిందే. బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పట్లో సుమారు రూ.3 వేల కోట్లకు పైగా బకాయిలు పెట్టింది. రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వడ్డీ లేని రుణాల చెల్లింపుపై నిర?యం తీసుకున్నారు.

# వేలాది మంది నిరుపేదలకు కంటి ఆరోగ్యంపై అవగాహన పెంచి,

## వందలాది మంది పేదప్రజలకు కంటి చూపును అందిస్తున్న - సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరం...





ఏడు(7)రోజులుగా నిరంతర సేవలు ...
నేటితో ముగిసిన ఉచిత కంటి పరీక్షలు..
నాలుగు రోజులుగా"110 మంది కంటి శుక్లాల పేషెంట్లకు" విజయవంతంగా సర్జరీలు పూర్తి..
గతవారం రోజులనుండి శిబిరాన్ని సందర్శించిన 6000మందిలో...
4500 మందికి పైగా నిరుపేదలకు విజయవంతంగా ఉచిత కంటి పరీక్షలు పూర్తి చేయగా...
2800 మందికి పైగా ఉచిత కంటి అద్దాల పంపిణీ..
170 మంది పేషెంట్లు కంటి శుక్లాల సర్జరీకి ఎంపికవ్వగా,ఈరోజు వరకు"110" మంది పేషెంట్లకు ఆపరేషన్లు పూర్తి,సోమవారం వరకు కొనసాగనున్న సర్జరీల ప్రక్రియ..

**పల్లె వెలుగు దినపత్రిక:** కల్వకుర్తి నియోజకవర్గ వర్గ మరియు పరిసరప్రాంత ప్రజలకోసం ఐక్యతఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు%ు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు.. ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర నేత్రాలయ చెన్నై వారిచే.. కల్వకుర్తి %జ‌ఖ%ు ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో ఈరోజుతో కంటి పరీక్షల సేవలు ముగియనుండటంతో సుమారుగా 1200 మందికి పైగా ఉచిత కంటి శిబిరానికి హాజరయ్యారు...

ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ... నిరుపేదలకు ఉచిత కంటి వైద్య సేవలు అందించి,వారికి కంటి సమస్యలకు తగిన పరిష్కారం అందించడంతో పాటు కంటి సర్జరీలతో కంటి చూపును అందించాలనేమా ప్రయత్నంలో భాగంగా ఏర్పాటు చేసిన కల్వకుర్తి కంటి వైద్య శిబిరానికి వస్తున్న స్పందన సంతోషకరమని,ఈరోజు కంటి పరీక్షలకు చివరిరోజు కావడంతో నియోజకవర్గ మరియు పరిసరప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున ఉచిత కంటి వైద్య శిబిరానికి హాజరయ్యారని,ఈ ఒక్కరోజులోనే 1200 మంది శిబిరానికి హాజరయ్యారని,800 మందికి కంటి పరీక్షలు నిర్వహించామని,వీరిలో 550 మందికిపైగా ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశామని, ఈ ఏడు రోజులు ఐ క్యాంప్ కి 6000 మందికి పైగా హాజరవ్వగా,వారిలో 4500 మందికి కంటి సమస్యలు గల వారికి పరీక్షలు చేసి,2800 మందికి పైగా ఉచిత అద్దాలు పంపిణీ చేశామని,కంటి శుక్లాల సర్జరీకి ఎంపిక అయిన 170 మంది పేషెంట్లో ఈరోజుతో 110 మందికి విజయవంతంగా ఆపరేషన్లు పూర్తి చేశామని,కంటి ఆపరేషన్ల ప్రక్రియ సోమవారం వరకు పొడిగించడం జరిగిందని, ఇంత పెద్ద ఎత్తున మా క్యాంప్ సేవలను ఉపయోగించుకున్న నియోజకవర్గ ప్రజానీకానికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు... ఈ కార్యక్రమంలో..ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీరాములు,నరేందర్ గౌడ్, యూసుఫ్ బాబా,గణేష్,రఘు,యాదయ్య, శ్రీపతి,శేఖర్,రాఘవేందర్,శ్రీను, నాగిళ్ల శివ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి నుంచి కేసీఆర్ డిశ్చార్జి

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. వైద్య పరీక్షల నిమిత్తం ఆయన నిన్న మరోమారు సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో చేరారు. వైద్య పరీక్షల అనంతరం వైద్యులు డిశ్చార్జ్ చేయడంతో ఆయన హైదరాబాద్ నందినగర్‌లోని తన నివాసానికి చేరుకున్నారు. అనారోగ్యంతో వారం రోజుల క్రితం ఆయన యశోద ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. రెండు రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొంది ఈ నెల 5వ తేదీన డిశ్చార్జ్ అయ్యారు. అయితే, ఆ సమయంలో వారం తర్వాత మళ్లీ ఆసుపత్రికి రావాలని వైద్యులు సూచించిన నేపథ్యంలో ఆయన నిన్న ఉదయం ఆసుపత్రికి వెళ్లి జాయిన్ అయ్యారు. ఆసుపత్రిలో అన్ని పరీక్షలు చేయించుకున్న అనంతరం కె. చంద్రశేఖర్ రావు సాయంత్రం డిశ్చార్జ్ అయ్యారు. ఆయన వెంట ఆయన సతీమణి శోభ, మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ ఎంపీ సంతోష్ తదితరులు ఉన్నారు.

## మలేషియాలో నదిలో కూలిపోయిన పోలీస్ హెలికాప్టర్

మలేషియాలోని జోహోర్ పులాయ్ నదిలో ఒక పోలీస్ హెలికాప్టర్ కుప్పకూలడంతో ఇద్దరు సీనియర్ పోలీస్ అధికారులతో సహా ఐదుగురు గాయపడ్డారు. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలుస్తోంది. మాక్ డ్రిల్ సమయంలో ఈ ఘటన జరిగినట్లు మలేషియా పౌర విమానయాన శాఖ తెలిపింది. మలేషియాతో కలిసి సింగపూర్, ఇండోనేషియా, థాయిలాండ్‌లు మిత్ర్తోమ్ 2025 పేరుతో బహుపాక్షిక అణు భద్రతా పరిశోధనా కసరత్తు చేస్తున్నాయి. ఈ ప్రారంభ కార్యక్రమంలో ఆయా దేశాలకు చెందిన పలు బృందాలు పాల్గొన్నాయి. ఈ క్రమంలో తంజుంగ్ కుపాంగ్ పోలీస్ స్టేషన్ నుంచి మలేషియాకు చెందిన ఎయిర్ బస్ (ఏఎస్ 355 ఎన్ హెలికాప్టర్) బయలుదేరింది. అయితే, ఇది గెలాంగ్ పటాలోని మలేషియా మారిటైమ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీ (ఎంఎంఈఏ) జెట్టీ సమీపంలోకి వచ్చిన వెంటనే ప్రమాదానికి గురై నదిలో పడిపోయింది. ఈ ప్రమాదం జరిగిన వెంటనే రెస్క్యూ బృందాలు రంగంలోకి దిగి పైలట్‌తో సహా ఐదుగురిని రక్షించాయి. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ప్రమాదానికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది.

# సీఎం చెప్పారా, అయితే ఏంటి

**దేవదాయశాఖ పోస్టుల భర్తీపై నిర్లక్ష్యం**
**వెంటనే భర్తీ చేయాలని సీఎం ఆదేశం**
**వర్చిలో ఆర్థిక శాఖ అనుమతి కోసం ఫైల్**
**4 నెలలుగా ఆర్థిక శాఖలోనే ఫైల్ పెండింగ్**
**అయినా పట్టించుకోని ఎండోమెంట్ అధికారులు**



రాష్ట్రంలోని దేవదాయ శాఖలో భారీగా పేరుకుపోయిన పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించినా.. అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. దీంతో దేవదాయశాఖ పాలన పూర్తిగా దెబ్బతింటోంది. ప్రతి విభాగంలోనూ ఇన్‌చార్జ్‌లే చక్రం తిప్పుతున్నారు. ఫలితంగా ఆలయాల ఆస్తులు, భూముల పరిరక్షణ ఇబ్బందిగా మారింది. దేవదాయశాఖలో పోస్టులు ఖాళీగా ఉన్నాయన్న సమస్యను ఆదిలోనే గుర్తించిన సీఎం చంద్రబాబు.. డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్, గ్రేడ్-1, గ్రేడ్-3 ఈవో పోస్టులు సహా మొత్తం 300 పోస్టులను భర్తీ చేయాలని ఆదేశించారు. కేవలం నాలుగు నెలల్లోనే ఈ ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత దేవదాయ శాఖపై చేపట్టిన తొలి సమీక్షలోనే ముఖ్యమంత్రి ఈ మేరకు నిర?యం తీసుకున్నారు. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి ఆదేశిస్తే ఫైల్స్ ఆగమేఘాల మీద పరుగులు పెట్టాలి. పనులు క్షణాల్లో పూర్తి కావాలి. కానీ, దేవదాయ శాఖలో దీనికి విరుద్ధంగా జరుగుతోంది. సీఎం ఆదేశించిన ఆరు నెలల తర్వాత ఖాళీలను గుర్తించారు. ముఖ్యమంత్రి గత ఏడాది ఆగస్టు 24న జరిగిన సమీక్షలో ఆదేశాలు జారీ చేశారు. దేవదాయ శాఖ అధికారులు ఈ ఏడాది వర్చి 8న ఫైల్ సిద్ధం చేసి ఆర్థిక శాఖకు పంపించారు. పోస్టుల భర్తీకి అనుమతి కోరుతూ ఆర్థిక శాఖకు చేరిన ఫైల్ ఇప్పటి వరకు ఒక్క అడుగు కదా ముందుకుపడలేదు. ఆర్థిక శాఖ అధికారులు సదరు ఫైల్‌ను అత్యంత భద్రంగా పక్కన పెట్టారు. ఇది సీఎం ఆదేశాల మేరకు వచ్చిన ఫైల్ అన్న విషయన్ని దేవదాయ, ఆర్థిక శాఖల అధికారులు మరచిపోయారు. సీఎం ఆదేశాల మేరకు ఫైలును పంపేశామని భావించిన దేవదాయ శాఖ అధికారులు చేతులు దులుపుకొన్నారు. ఇక, ఆర్థిక శాఖ వర్గాలు కదా దీనిని పట్టించుకోలేదు. ఇలా రెండు శాఖల మధ్య సమన్వయం లోపం వల్ల ఖాళీల భర్తీ ప్రక్రియ దాదాపు పది నెలలుగా నిలిపోయింది. కాగా, పోస్టుల భర్తీ చేయమని ముఖ్యమంత్రి ఆదేశం మరో 20 రోజుల్లో ఏడాది పూర్తవుతుంది.

**ఆర్థిక భారం లేదు!** దేవదాయ శాఖలో పోస్టులు భర్తీ చేయడం వల్ల లేదా కొత్త ఉద్యోగాలు కల్పించడం వల్ల ఆర్థిక శాఖపై ఎలాంటి భారం ఉండదని తెలుస్తోంది. శాఖలో ఉద్యోగుల జీతభత్యాలు, ఇతర అలవెన్సులు మొత్తం ఆలయాల నుంచి వచ్చే ఆదాయం ద్వారానే ఇస్తారు. ఈ నేపథ్యంలో పోస్టులు భర్తీ చేయడం వల్ల ప్రభుత్వ ఖజానాపై ర.కోట్లలో భారం పడుతుందన్న బెంగ లేదు. సీఎం చెప్పారా, అయితే ఏంటి

# తెలుగువారి అపురూప కళాస్రష్ట

తెలుగులో ప్రాచీన చిత్రకళకు వేల సంవత్సరాల చరిత్ర ఉన్నప్పటికీ ఆధునిక చిత్రకళకు వందేళ్ల చరిత్ర మాత్రమే ఉంది. రాజమహేంద్రవాసి దామెర్ల రామారావుతో ఆధునిక ఆంధ్ర చిత్రకళ చరిత్ర ప్రారంభమైంది. గత వందేళ్లలో వడ్డాది పాపయ్య, బాపు, కె. రాజయ్య, కె. లక్ష్మాగౌడ్, అంట్యాకుల పైడిరాజు, సి.ఎస్.ఎన్. పట్నాయక్, బి.వి. నరసింహారావు, బి.ఎ. రెడ్డి, దేవగుప్తాపు శ్రీనాథ పుడయార్, జి. నరసింహారావు, గౌస్ బేగ్, పద్మశ్రీ ఎన్. కృష్ణారెడ్డి, పద్మశ్రీ ఎస్వీ. రామారావు, తోట నరసింహం తదితరులు మన చిత్రకళకు గుర్తింపు, గౌరవం తెచ్చారు.వీరిలో కృష్ణారెడ్డి, ఎస్వీ రామారావులు చిత్రకళా సాధనతో పాటు బోధకులుగా కూడా పేరు పొందారు. కృష్ణారెడ్డి ప్రింట్ మేకింగ్‌లోను, రామారావు ఆధునిక చిత్రకళా రీతుల్లోను ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వీరిద్దరూ అమెరికాలో అత్యున్నత కళాకారులుగా పేరుపొందినా, మన రాష్ట్రంలో ఈ తరం చిత్రకారులకే వీరి గురించి అంతగా తెలియదు. అందుకు కారణం వీరు అమెరికాలో స్థిరపడటమే. చిత్రకళలో అనేక విభాగాలున్నాయి. అందులో ప్రింట్ మేకింగ్ అనేది భారతదేశంలో, ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాల్లో అంతగా ప్రాచుర్యం పొందలేకపోయింది. విదేశాలలో ఈ కళాప్రక్రియకు ఎంతో ఆదరణ ఉన్నది. ఈ పద్ధతిలో చిత్రకారుడు అనుకున్న భావాన్ని ఒక జింక్ ప్లేటుపై గీసి, దానిని యాసిడ్‌లో ముంచితే, ఆ ప్లేటుపై చిత్రం గోచరిస్తుంది. దానిపై కావలసిన రంగులను వేసి, పేపరుపై ముద్రించడాన్ని ప్రింట్ మేకింగ్ అంటారు. ప్రింట్ మేకింగ్‌లో అనేక రకాలు, పద్ధతులు ఉన్నాయి. కాగితం, వస్త్రాలు, కలప, లోహం తదితరాలపై కూడా ముద్రించవచ్చు. ఎలక్ట్రానిక్ యుగం రాకముందు ప్రింట్ మేకింగ్ ద్వారానే ముద్రణలు జరిగాయి.తెలంగాణకు చెందిన పి. గౌరి శంకర్, దేవరాజ్ డకోజీ, కె. లక్ష్మాగౌడ్, డి.ఎల్.ఎన్.రెడ్డి తదితరులు 1970 దశకంలో హైదరాబాద్ కేంద్రంగా ప్రింట్ మేకింగ్‌లో విశేష కృషి చేశారు. తరువాత దేవరాజ్ న్యూఢిల్లీ వెళ్లి అక్కడ గర్హి స్టుడియో విభాగాధిపతిగా పనిచేశారు. ప్రపంచంలో అగ్రశ్రేణి ప్రింట్ మేకరుగా గుర్తింపు పొందిన ఎన్. కృష్ణారెడ్డి చిత్తూరు జిల్లాకు చెందిన నందనూరులో 1925 జూలై 15న జన్మించారు. 1941లో శాంతినికేతన్‌లో ప్రఖ్యాత చిత్రకారుడు నందలాల్ బోస్ వద్ద శిష్యరికం చేసి, 1946లో ఫైన్ ఆర్ట్స్ పట్టా పొందారు. తరువాత 1947%--%50 వరకు మద్రాసు కళాక్షేత్రంలోని కళా విభాగానికి అధిపతిగా వ్యవహరించారు.

అనంతరం లండన్ విశ్వవిద్యాలయానికి చెందిన స్లేడ్ స్కూల్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందారు. పారిస్‌లో శిల్పకళలో ప్రసిద్ధి పొందిన శిల్పి జడ్కిన్‌తో, మిలన్‌లో మెరినో మెరినోతో ప్రింట్స్ రూపొందించడంలో కలిసి పనిచేస్తూ చిత్రకళను అధ్యయనం చేశారు. 1965 నుంచి పారిస్‌లోని అటులియర్ 17 స్టూడియోకు అసోసియేట్ డైరెక్టర్‌గా, విస్కాన్సిన్ విశ్వవిద్యాలయంలో ఆర్ట్ విభాగానికి ప్రొఫెసర్‌గా పనిచేశారు. కృష్ణారెడ్డి రూపొందించిన ప్రింట్ మేకింగ్‌లో టెక్నిక్, శిల్పకళలోని ప్రతిభ అతనికి ఎనలేని గుర్తింపు తెచ్చాయి. ఆయన చిత్రాలలోని లావణ్యం, రంగుల సొగసు, భావనలో సౌందర్యం, నూతన రీతులు కళాభిమానులు, విమర్శకుల్ని మెప్పించాయి. వారి చిత్రాలు, శిల్పాలు నైరూప్యంగా ఉంటాయి. అలాగే చిత్రాల్లో వాడిన రంగులు ప్రత్యేకంగా ఉండి ఆలోచింపచేస్తాయి. కృష్ణారెడ్డి చిత్ర, శిల్పకళా ప్రతిభ గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 1972లో పద్మశ్రీ పురస్కారంతో గౌరవించింది. 1980లో విశ్వభారతి విద్యాలయం గగన్ అబనీ పురస్కారాన్ని నాటి ప్రధాని ఇందిరాగాంధీ చేతుల మీదుగా బహుకరించారు. అదే సంవత్సరం తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆయన్ని గౌరవ డాక్టరేట్‌తో సత్కరించింది. 1997లో అఖిలభారత లలిత కళల సంఘం వారిని 'కళారత్న' పురస్కారంతో గౌరవించింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రసిద్ధ చిత్రశాలల్లోనూ ఆయన చిత్రాలు ఉన్నాయి. ఆ మహాకళాకారుడు న్యూయార్క్‌లో 2018 ఆగస్టు 22న కన్నుమూశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం

**బీసీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్‌కు తెలంగాణ కేబినెట్ ఆమోదం**
**స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పన**
**రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక ఎన్నికలని ప్రభుత్వం స్పష్టీకరణ**
**అమిటీ, సెంటినరీ సంస్థలకు యూనివర్సిటీ హోదా మంజూరు**
**17 వేలకు పైగా ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ సిద్ధం**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. బీసీ రిజర్వేషన్లను కల్పిస్తూ ఆర్డినెన్స్ జారీ చేయడానికి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు మీడియా సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళతామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇందుకోసం 2018లో తెచ్చిన చట్టాన్ని సవరించాలని నిర?యించినట్లు ఆయన తెలిపారు. దేశంలోనే ఆదర్శంగా రాష్ట్రంలో కులగణన ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేశామని ఈ సందర్భంగా గుర్తుచేశారు.మంత్రివర్గ సమావేశంలో మరికొన్ని కీలక నిర?యాలు కూడా తీసుకున్నారు. ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలైన అమిటీ, సెంటినరీ రిహాబిలిటేషన్‌లకు ప్రైవేట్ యూనివర్సిటీ హోదా కల్పిస్తూ కేబినెట్ ఆమోదం తెలిపిందని పొంగులేటి వివరించారు. ఈ వర్సిటీలలో రాష్ట్ర విద్యార్థులకు 50 శాతం సీట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని అన్నారు. 17 వేలకు పైగా ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్ సిద్ధంగా ఉందని, మార్చి నాటికి లక్ష ఉద్యోగాలు ఇచ్చేందుకు మంత్రివర్గంలో నిర?యించామని తెలిపారు. ఇప్పటివరకు 19 కేబినెట్ సమావేశాలు నిర్వహించి, 321 అంశాలకు ఆమోదం తెలిపినట్లు ప్రభుత్వం పేర్కొంది.



## మయన్మార్ లో బౌద్ధారామంపై వైమానిక దాడి.. పలువురు మృతి

మయన్మార్‌లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. సగయింగ్ ప్రాంతంలోని ఒక బౌద్ధారామంపై జరిగిన వైమానిక దాడిలో 23 మంది మృతి చెందగా, 30 మందికి పైగా గాయపడ్డారు. ఈ విషయాన్ని స్థానిక మీడియా వెల్లడించింది. క్షతగాత్రుల్లో పది మంది పరిస్థితి విషమంగా ఉందని ఆన్ లైన్ మీడియా తెలిపింది. బౌద్ధారామానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి దాదాపు 150 మంది ఆశ్రయం పొందుతున్నారని తిరుగుబాటుదారుల నాయకుడు ఒకరు వెల్లడించారు. అయితే, ఈ దాడులపై అక్కడి మిలటరీ ఇప్పటి వరకు ఎటువంటి ప్రకటన చేయలేదు.

2021 ఫిబ్రవరిలో ఆంగ్ సాన్ సూకీ ప్రభుత్వాన్ని కూలదోసి సైన్యం అధికారాన్ని స్వాధీనం చేసుకున్నప్పటి నుంచి మయన్మార్ అల్లకల్లోలంగా ఉంది. ఇది క్రమంగా అంతర్యుద్ధానికి దారితీసింది.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్ణయంపై ఎమ్మెల్సీ కవిత హర్షం




తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర?యాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్వాగతించారు. ఈ మేరకు గురువారం ఆమె 'ఎక్స్' వేదికగా తన స్పందనను తెలియజేస్తూ ప్రభుత్వ నిర?యంపై హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టాన్ని సవరించి బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్న ప్రభుత్వ వైఖరిని ఆమె ప్రశంసించారు. ఈ దిశగా అవసరమైన చర్యలను ప్రభుత్వం తక్షణమే ప్రారంభించాలని ఆమె కోరారు. ఈ నిర?యం తెలంగాణలోని బీసీల విజయమని కవిత అభివర?ించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తెలంగాణ జాగృతి సంస్థ మొదటి నుంచి బలంగా డిమాండ్ చేస్తోందని, కేబినెట్ తాజా నిర?యం తమ పోరాటానికి లభించిన స్పష్టమైన విజయమని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా కవిత జై బీసీ, జై జాగృతి అనే నినాదాలను తన ట్వీట్ కు ట్యాగ్ చేశారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com